

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా

**మెగా డీఎస్సీ మాట నిలబెట్టుకున్నాం**

- మంత్రి లోకేష్ ఉద్ఘాటన

- కొత్త టీచర్లకు శుభాకాంక్షలు

5

# రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం





- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- వారి త్యాగాలు మరువబోము
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం
- రైతుల సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి

2



## విశాఖ భాగస్వామ్య సదస్సుకు రండి

- ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల ప్రస్థానం అద్భుతం
- జీఎస్టీ సంస్కరణలకు రాష్ట్రం తరపున అభినందనలు
- ప్రధాని మోదీతో భేటీలో సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ (చైతన్యరథం): దేశరాజ ధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి విశాఖలో జరిగే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధ్యక్షత వహించాలని ఆహ్వానించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో ప్రధాని మోదీతో సోమవారం చంద్రబాబు భేటీ అయ్యారు. అనంతరం ఈ భేటీపై ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వ అధిపతిగా ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తిచేసిన అద్భుతమైన మైలురాయిని అధిగమించిన ప్రధానిని ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున అభినందించాను. అంతే కాకుండా ప్రజా జీవితాల్లో మేలైన మార్పులు తీసుకొచ్చేలా జీఎస్టీలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చినందుకు కూడా ప్రధానికి అభినందనలు తెలియజేశాను. దీనిపై ప్రజల సంతోషాన్ని, కృతజ్ఞతలను తెలియజెప్పేందుకు కర్నూలులో ఈ నెల 16న తలపెట్టిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' సభకు రావాలని ప్రధానికి ఆహ్వానించాను. అదే విధంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు –2025కి అధ్యక్షత వహించాలని ప్రధానిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు.




### సమయాన్ని నిర్దేశించుకుని

## నిర్మాణాలు పూర్తి చేయాలి

- వీలైనంత వర్క్ ఫోర్స్ పెట్టండి
- అవసరమైన మిషనరీని తీసుకురండి
- సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని నిర్మాణాలపై సీఎం సమీక్ష
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించి ప్రతిఫ్లోరును పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

5

## పెట్టుబడులే లక్ష్యం



- ఏపీ బ్రాండ్ ఇమేజ్ కూడా పెంచేలా పార్టనర్షిప్ సమ్మిట్
- సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహణ
- సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ ఆహ్వానం
- ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని సీఎం నిర్ణయం

3

### చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ నిరంతర కృషి..

## ఏపీకి అతిభారీ పెట్టుబడి

- చారిత్మాత్మక గూగుల్ ఏఐ హబ్‌కు నేడు ఢిల్లీలో ఎంఓయూ
- రూ. 87,250 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ
- రాష్ట్ర చరిత్రలో మైలురాయి, భవిష్యత్‌ను మలుపు తిప్పే కీలక ప్రాజెక్ట్
- గూగుల్ రాకతో ఏఐ సిటీగా విశాఖ రూపాంతరం
- మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలిచర్చలు
- రాష్ట్రానికి భారీ ఆదాయం, యువతకు 1.88లక్షల ఉద్యోగావకాశాలు

3



## రాష్ట్ర గతిని మార్చే ఒప్పందం

- మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ సంస్థ మంగళవారం చరిత్రలో నిలిచిపోయే ఎంఓయూ చేసుకోనుందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2024 అక్టోబర్ నెలలో అమెరికాలోని గూగుల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి తాను జరిపిన చర్చలు రాష్ట్రగతిని మార్చే అతి భారీ పెట్టుబడికి బాటలు వేశాయన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను సమూలంగా మార్చే గేమ్ ఛేంజర్‌లా అతి పెద్ద టెక్ దిగ్గజం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్లేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఒక సంవత్సరం పాటు సాగిన నిరంతర చర్చలు, అవిశ్రాంత కృషి ఫలితంగా మంగళవారం మనం చరిత్ర సృష్టించబోతున్నాం. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గూగుల్ సంస్థ ఎంఓయూపై సంతకం చేయనుంది. ఇది రాష్ట్ర డిజిటల్ భవిష్యత్తు, ఇన్నోవేషన్ల రంగంలో భారీ ముందడుగు. ప్రపంచ స్థాయిలో గుర్తింపునకు ఇది ప్రారంభం మాత్రమేనని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

# రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం

- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- వారి త్యాగాలు మరువబోం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం
- రైతుల సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి




అమరావతి (చైతన్యరథం): రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రాజధాని అమరావతిలో జీప్లస్ 7విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీఏ,ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్‌శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం ఈ భవన నిర్మాణం చేపట్టింది. ఈ కార్యాలయం ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవిభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి పెద్దఎత్తున భూమి కావాలి... ప్రణాళికలకు అను గుణంగా రాజధాని నిర్మించగలరా అని అందరూ అనుమానపడ్డారు. అయితే సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరా వతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మా ణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు... మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభమని ముఖ్యమంత్రి వివరించారు.

## రాజధాని పోరాటంలో జోలె పట్టాను

రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి..నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. అమరావతి ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుం ది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామిక వేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలులేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందామని సీఎం చెప్పారు.

## ఆ ముగ్గురికి రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత

రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది... ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.








చైతన్యరథం

# పెట్టుబడులే లక్ష్యం

- ఏపీ బ్రాండ్ ఇమేజ్ కూడా పెంచేలా పార్టనర్షిప్ సమ్మిట్
- సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహణ
- సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ ఆహ్వానం
- ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని సీఎం నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక,సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిధిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్-గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు.

## రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి

గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## విశాఖలో 4వ సారి సీఐఐ సదస్సు

సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు కూడా విశాఖ నగరమే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్-నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్' థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.


## ఇవీ సెషన్లు

ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాజజీ-ఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్-సప్లయ్ చైన్, సస్టెయినబిలిటీ-క్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ పాల్గొన్నారు. మంత్రి లోకేష్.. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే పలుదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు రోడ్‌షోలు నిర్వహించారు.

---

### చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ నిరంతర కృషి..

# ఏపీకి అతిభారీ పెట్టుబడి




గత ఏడాది అక్టోబర్ 31న అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ (ఫైల్ ఫోటోలు)

- చారిత్మాత్మక గూగుల్ ఏఐ హబ్‌కు నేడు ఢిల్లీలో ఎంఓయూ
- రూ. 87,250 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ
- రాష్ట్ర చరిత్రలో మైలురాయి, భవిష్యత్‌ను మలుపు తిప్పే కీలక ప్రాజెక్ట్
- గూగుల్ రాకతో ఏఐ సిటీగా విశాఖ రూపాంతరం
- మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలిచర్చలు
- రాష్ట్రానికి భారీ ఆదాయం, యువతకు 1.88లక్షల ఉద్యోగావకాశాలు

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు మంగళవారం న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదరనుంది. ఇది ఏపీ చరిత్రలో మైలురాయిగా నిలవబోతోంది. భారత ఏఐ శక్తిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఏఐ) కేంద్రాన్ని "గూగుల్ ఏఐ హబ్" పేరుతో శ్రీకారం చుట్టనుంది. విశాఖలో పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ.87,250 కోట్లు)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయుపై న్యూఢిల్లీలో సంతకాలు చేయనున్నారు. ఇది భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా రికార్డు సృష్టించబోతోంది. న్యూఢిల్లీలోని మాన్ సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీవైష్ణవ్,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఎంఓయుపై సంతకాలు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఒప్పందం ప్రధాన లక్ష్యం.

## ఆసియాలోనే గూగుల్ అతి పెద్ద ప్రాజెక్ట్

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సందర్భంగా గత ఏడాది అక్టోబర్ 31వతేదీన శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చల్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏఐ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఆ తరువాత గూగుల్ ప్రతినిధులతో పలుదఫాలుగా జరిగిన చర్చలు కార్యరూపం దాల్చాయి. గూగుల్ ఏఐ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థ పూర్తి ఏఐ సాంకేతిక వేదికకు ఆతిథ్యం ఇవ్వగల అవకాశం లభిస్తుంది. దీని ద్వారా భారతదేశంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక నాయకత్వం వహించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గూగుల్ సంస్థ రాబోయే అయిదేళ్లలో (2026-2030 మధ్య) సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతి పెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలోని యువత కోసం విస్తృత స్థాయి ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు. అలాగే, ఈ ఏఐ హబ్ ద్వారా విశాఖపట్నానికి మరిన్ని గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముంది. తద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో విశాఖ ప్రధాన కేంద్రంగా మారుతుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ స్థాయి ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌గా అభివృద్ధి చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం.

## ఏఐ సిటీగా విశాఖ

గూగుల్ చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నాన్ని ఏఐ సిటీగా మార్చబోతోంది. విశాఖలో ఏర్పాటుచేసే డేటా సెంటర్ ద్వారా గూగుల్ తన పూర్తి కృత్రిమ మేధ (ఏఐ) వ్యవస్థను అమలు చేసి, భారతదేశంలో ఏఐ ఆధారిత ట్రాన్స్‌ఫర్మేషన్ ను వేగవంతం చేయనుంది. ఈ కొత్త ఏఐ హబ్‌లో అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ సామర్థ్యం, భారీ స్థాయి ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి, విశాఖపట్నాన్ని భారతదేశ ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కేంద్రంగా నిలబెడుతుంది. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచేసే విధంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్‌డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం పొందింది. ప్రాజెక్టును వేగవంతంగా ప్రారంభించడానికి వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్లగ్-అండ్-ప్లే మౌలిక వసతులను ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖలు సమన్వయంతో అందించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

చైతన్యరథం





# స్వప్న సాకారంలో
# తొలి ఘట్టం!





ఆగిపోయిన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కల మళ్లీ సజీవమై, నిలబడిన చారిత్రక ఘట్టం ఇది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభమైన రాజధానిలోని తొలి శాశ్వత భవనం ఇది. ఇది కేవలం ఒక భవంతి కాదు! ఇది గతంలోని నిరాశను తొలగించి, భవిష్యత్తుపై దృఢ సంకల్పాన్ని చాటే ఆశయ సౌధం. అమరావతి ఇక స్థిరంగా ఉంటుంది అనే విశ్వాసానికి, స్థిరత్వానికి తొలి శాశ్వత చిహ్నం. భూములిచ్చి ఏళ్లపాటు నిరీక్షించిన వేలాది మంది రైతులకు దక్కిన తొలి విజయం. రాజధాని అమరావతిలో సీఆర్డీయే కార్యాలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ప్రారంభించి ప్రతి ఫ్లోర్‌లోకి వెళ్లి నిశితంగా పరిశీలించారు. అనంతరం సీఆర్డీయే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, పొన్నూరు, తిరువూరు ఎమ్మెల్యేలు ధూలిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.


















# సమయాన్ని నిర్దేశించుకుని నిర్మాణాలు పూర్తి చేయాలి



- వీలైనంత వర్క్ ఫోర్స్ పెట్టండి
- అవసరమైన మిషనరీని తీసుకురండి
- సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని నిర్మాణాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించి ప్రతిఫ్లోరును పరిశీలించిన సీఎం

అమరావతి (చైతన్యరథం): రాజధాని నిర్మాణాల పూర్తికి కచ్చితమైన సమయాన్ని నిర్దేశించుకుని ఆ మేరకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో సోమవారం సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ప్రతి ఫ్లోర్‌ను పరిశీలించారు. ఏ అంతస్తుల్లో ఏయే కార్యాలయాలు ఏర్పాటు చేశారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సీఆర్డీఏ భవనంలోనే రాజధాని నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పనులు ప్రారంభించిన చోట నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం ఆరా తీశారు. పనులకు ఎలాంటి ఇబ్బంది కలగని విధంగా నిర్మాణాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనులకు ఏమైనా ఇబ్బందులు వచ్చినా... వర్షాకాలం పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు పరుగులు పెట్టించాలన్నారు.

నిర్దేశిత సమయంలో పనుల పూర్తికి తగినంతగా వర్క్‌ఫోర్స్‌ను నియమించుకోవాలన్నారు. అవసరమైతే మరింత మందిని రప్పించాలన్నారు. అధునాతన యంత్రసామగ్రిని తీసుకురావాలన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేవు. ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా చెబుతానన్నారు. ఈ సమీక్షలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా

## మెగా డీఎస్సీ మాట నిలబెట్టుకున్నాం

- మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- కొత్త టీచర్లకు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): అడ్డంకులు ఎదురైనా, కొందరు ఆటంకాలు సృష్టించినా మెగా డీఎస్సీ మాట నిలబెట్టుకున్నామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. వేలాదిమంది ఉద్యోగ కల సాకారం చేశాం. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే, లక్షలాది ఉపాధ్యాయులకు కొత్తగా 16 వేల మంది నూతన ఉపాధ్యాయులు తోడవుతున్నారు ఆటపాటలతో, మంచి మాటలతో విద్యార్థుల సమగ్ర వికాసాన్ని గురుతర బాధ్యతగా నిర్వర్తించాలని వారిని కోరుతున్నాను. సోమవారం నుంచి ఉపాధ్యాయులుగా బడిలో అడుగుపెడుతున్న సందర్భంగా కొత్త టీచర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# నకిలీ మద్యం.. అసలు స్కెచ్ జోగి రమేష్‌దే!



- వైసీపీ హయాంలోనే పెద్దస్థాయిలో దందా
- కూటమి ప్రభుత్వంలో నిఘా పెరగటంతో ఆపేశాం
- మళ్లీ మొదలెట్టాలని చెప్పిన జోగి
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పన్నాగం
- ఆయన సూచనల మేరకే తంబళ్లపల్లెలో నకిలీ మద్యం ప్లాంట్
- తన మనుషులతోనే అధికారులకు లీక్‌లు, తరువాత దాడులు
- ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు సంచలన వీడియో



అమరావతి (చైతన్యరథం): నకిలీమద్యం వ్యవహారంలో అసలు స్కెచ్ వైసీపీ నాయకుడు జోగి రమేష్‌దని .. ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావు వెల్లడించాడు. వైసీపీ హయాంలోనే పెద్ద ఎత్తున నకిలీ మద్యం వ్యాపారం చేశామని.. ఆ సమయంలో ఏమీ కాదని.. పోలీసులు పట్టుకుంటే బెయిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైసీపీ ఓడిపోయిన తర్వాత కూటమి ప్రభుత్వంలో నిఘా ఎక్కువ కావడంతో నకిలీ మద్యం తయారీ ఆపేశామన్నారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు.

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో మద్యం దుకాణాలను లాటరీలో పొందానని.. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్లీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలే చేసే కుట్రతో.. మళ్లీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలని అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లపల్లె నుంచి ప్రారంభిస్తే ఒక వేళ దొరికితే.. ప్రభుత్వంపై బురద చల్లవచ్చని.. జోగి రమేష్ సూచించారు. పై వారి ఆదేశాలతోనే తనకు నమ్మకస్తుడిని కాబట్టి ఈ పని అప్పజెప్పుతున్నానన్నారు. నువ్వైతేనే ఈ పని చేయగలవు అని జోగి రమేష్ నాతో అన్నారు. లిక్కర్ తయారీ చెయ్యండి. మంచి సమయం చూసి మీరు ఎవరూ దేశంలో లేనప్పుడు బయటపెట్టి దానిని ప్రభుత్వం మీద రుద్దుదామని జోగి రమేష్ నాతో అన్నారు. వేరేవాళ్ల పేరుమీద రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. అ తరువాత జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడని జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. దొరికితే అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పిన జోగి ఇప్పుడు పట్టించుకోవడం లేదని చెప్పారు.

అంతేకాదు, ఈ కేసులో టీడీపీ నేతలను ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. మన ప్లాన్ వర్కవుట్ అవ్వలేదు. ఇబ్రహీంపట్నం లో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని జోగి రమేష్ అన్నారు. చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించాడు. సాక్షి మీడియాను కూడా ముందే అక్కడ ఉంచారు. అనుకున్నట్లుగానే అంతా జరిగింది.. చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది.. అంతా బాగా జరిగింది.. నువ్వు ఇండియాకు రావాల్సిన అవసరం లేదు అని జోగి రమేష్ అన్నారు. అంతా నేను చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తా అని హామీ ఇచ్చిన జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడ్ని కూడా ఇందులో ఇరికించాడని జనార్దన్ రావు ఆవేదన వ్యక్తం చేశాడు.

నీ ఫ్రెండ్ జై చంద్రారెడ్డి ఎలాగూ ఆఫ్రికాలో వ్యాపారాలు చేసుకుంటున్నాడు. అతనికి వచ్చే ఎన్నికల్లో సీటు రాదు అని జోగి రమేష్ నన్ను నమ్మించాడు. జై చంద్రారెడ్డి కి జరిగిన దానికి అసలు సంబంధం లేదు. జోగి రమేష్‌తో నాకు చిన్నప్పటినుండి పరిచయం. నన్ను నమ్మించి జోగి రమేష్ మోసం చెయ్యడంతో బయటకు వచ్చి నిజం చెబుతున్నా అని జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది.

ఇలాంటి కుట్రల్లో జోగి రమేష్ రాటుదేలి పోయారు. అధికారంలో ఉన్నప్పుడు ఇష్టారీతిన దోపిడీకి పాల్పడ్డ విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆయన నకిలీ మద్యం వ్యవహారంలో సూత్రధారిగా బయటకు రావడం సంచలనంగా మారనుంది.

# ప్రధాని పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- అధికారులతో సమీక్షలో మంత్రులు**

కర్నూలు (చైతన్యరథం): ఈ నెల 16న కర్నూలులో జరిగే సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రులు సూచించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సభకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభ ఏర్పాట్లపై నగరంలోని రాగమయూరి గ్రీన్‌హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం మంత్రులు సమీక్షించారు. సోమవారం ఉదయం అమరావతిలో సీఆర్డీఏ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారాయణ అనంతరం నేరుగా కర్నూలుకి వచ్చి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్ గారు, సత్యకుమార్ యాదవ్‌ల తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు.. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య



సదుపాయాలు కల్పించాలన్నారు..

సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అనంతపురం, ఆదోని, కమలాపురం, గిద్దలూరు, కందుకూరు, కనిగిరి ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, డా.పార్ధసారథి, కృష్ణ చైతన్య రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు

**- పరిశ్రమలను వెళ్లగొట్టిన చరిత్ర జగన్‌రెడ్డిదే**

**- ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్**



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం 16 నెలల పాలన పూర్తి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ఐటీ మంత్రి లోకేష్ సూచనలతో సమపాళ్లలో సంక్షేమం, అభివృ ద్ధిని సాధిస్తోందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ఆనందం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. విశాఖపట్నంలో గూగుల్ టెక్ రూ.87,500 కోట్లతో సౌత్ ఏషి యాలోనే అతిపెద్ద డేటా సెంటర్ నిర్మించడం రాష్ట్రానికి గర్వకా రణం, విశాఖను దేశంలోనే ఐటీ హబ్‌గా మారబోతోంది. తెలుగు దేశం ప్రభుత్వం పరిశ్రమలు, పెట్టుబడులను తీసుకురావడంలో బ్రాండ్‌గా నిలిస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో పెట్టుబడులను తరి మేసిన బ్రాండ్‌గా చరిత్రలో నిలిచింది. గతంలో ప్రతిరోజూ సంస్థ లు రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్న వార్తలు వినిపించగా, నేడు చంద్ర బాబు సుపరిపాలనతో ఇప్పుడు ఐటీ, ఇతర పరిశ్రమలు పోటీపడి రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు తీసుకొచ్చి, యువతకు ఉద్యోగాలు కల్పించే ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభు త్వం పనిచే స్తోంది. చంద్రబాబు, లోకేష్ రోజుకు 18 గంటలకు పైగా పని చేస్తూ విదేశీ పర్యటనల ద్వారా పెట్టుబడులను ఆకర్షి స్తున్నారు. ఈ సమర్థతను చూసి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముం దుకొస్తున్నాయి. మంగళగిరిలో స్కిల్ సెన్సస్ ప్రోగ్రాం ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా యువత నైపుణ్యాలకు శిక్షణ ఇచ్చి, వారి సామ ర్థ్యానికి తగ్గ ఉద్యోగాలు కల్పించేందుకు లోకేష్ కృషి చేస్తున్నారు. గత ఐదేళ్లలో యువత ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లిన పరిస్థితి నుంచి, ఇప్పుడు స్వరాష్ట్రంలోనే ఉద్యోగాల కోసం తిరిగి వస్తున్నా రు. అమెరికా తర్వాత ఐటీ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం లో నిలవాలని చంద్రబాబు కృషి, స్థిరమైన విధానాలు, వేగవం తమైన అనుమతులతో దిగ్గజ పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడుల కు ముందుకొస్తున్నాయి. 16 నెలల్లో 6 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించే ఏర్పాట్లు జరిగాయి, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యో గాల వాగ్దానాన్ని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో కంపెనీలను తీసుకొస్తుందని తెలిపారు.

## రోడ్ సేఫ్టీపై హెూం మంత్రి అనిత సమీక్ష



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ ఏడీజీ కృపానంద త్రిపాఠి, డీఐజీ విజయరావు, మల్లికా గార్గ్ (టెక్నికల్ సర్వీసెస్)తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాఫిక్ చలానా సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ, తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై హెూం మంత్రి అధికారులకు పలు సూచినలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా



## కర్నూలు పర్యటనలో మంత్రి మండిపల్లి

**- ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన**

కర్నూలు(చైతన్యరథం): రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం కర్నూలు జిల్లా పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి రానున్న పర్యటనకు సంబంధించిన రవాణా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, బస్సు సదుపాయాలు సమయానుసారం అందుబాటులో ఉంచా లని రవాణా, ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# రాష్ట్రంలో టెక్ విప్లవం మొదలైంది

- **20 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు**
- **ఏఐ, డిజిటల్ టెక్నాలజీకి ఏపీ మార్గదర్శకం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు**
- **ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా**

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలను సృష్టించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ధన్యవాదాలు తెలిపారు. మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో మొదలైన క్వాంటం వ్యాలీ ప్రాజెక్ట్.. నేడు 16 నెలల్లోపే విశాఖ పట్నంలో అద్భుతంగా మలుస్తోంది. లోకేష్ తీసుకున్న సంస్కరణలు ఇక్కడ ఒక మైలురాయి.. యువత భవిష్యత్తు మారాలంటే ఐటీ విప్లవంలో గూగుల్ టెక్ వంటి సంస్థలు గొప్ప దోహదం పడతాయన్నారు. యువత సంతోషంతో ఉన్నారు..లోకేష్‌కు యువత తరపున ధన్యవాదాలు తెలిపారు.

**గూగుల్ టెక్ ఒప్పందంతో రూ.87,500 కోట్ల పెట్టుబడులు**

ఢిల్లీలో మంగళవారం జరగబోయే ఎంఓయూ ఒప్పందం గురించి మాట్లాడితే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష గూగుల్ టెక్‌తో చేసుకునే ఒప్పందం దాదాపు 87,500 కోట్ల పెట్టుబడిని తీసుకువస్తున్నారు. విశాఖలో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ నిర్మాణానికి ఇది ఒక మైలురాయి, రాష్ట్రాభివృద్ధికి గొప్ప ఊరట కల్పిస్తుంది. విశాఖపట్నంలో మొదలయ్యే ఈ ప్రాజెక్ట్ అద్భుతం. అలాగే టీసీఎస్ వంటి సంస్థలు కూడా 16 నెలల్లో శ్రీకారం చుట్టాయి. గూగుల్ వచ్చింది..మరిన్ని వస్తున్నాయని చెప్పగానే ప్రతిపక్ష నేత దురదృష్టవంతంగా గోలీలాడుతున్నారు. పానీపూరి, బండ్లు, ఫిష్ మార్కెట్లు తీసుకువచ్చామని చెప్పుకుంటూ ఇటీ ఐటీ సంస్థలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నిస్తున్నారు. జగన్ వైఖరితో విజయమ్మ కూడా తలదించుకునే పరిస్థితి.

**విశాఖలో టెక్ విప్లవం**

చంద్రబాబు ‘ఇది గేమ్ చేంజర్’ అని చెప్పుతుంటే, జగన్‌రెడ్డి ‘ఆంధ్ర అవినీతి’ అని అంటున్నారు. గేమ్ చేంజర్‌తో రాష్ట్ర భవిష్యత్తు మారిపోతుంది, యువతకు మార్గదర్శకాలుగా ఈ సంస్థలు ఉంటాయి. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి చూపించిన అవినీతి ఆటకు ప్రజలు గమనిస్తున్నారు. దేశంలోనే అత్యుత్తమ 26 పాలసీలు రూపొందించి, సంస్థలకు వేగంగా అనుమతులు, భూ కేటాయింపులు, పవర్ సప్లైలు– సింగిల్ విండో క్లియరెన్స్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. 16 నెలల్లో గూగుల్ టెక్ రాకతో విశాఖలో టెక్ విప్లవం మొదలైంది. గత ఐదేళ్ల చీకటి భవిష్యత్తు తర్వాత యువతలో నూతన ఉత్సాహం వచ్చింది.. పుస్తకాలు తీసుకుని చదవడం



మొదలెట్టారు, టెక్నాలజీ పెరుగుతుంది, ఉద్యోగ అవకాశాలు ఖచ్చితంగా వస్తాయి. ఐటీ మంత్రి లోకేష్ ఆంధ్ర యువతకు ఇచ్చిన కాన్ఫిడెన్స్ గొప్పది. 16 నెలల్లో 11 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 9.5 లక్షల యువతకు ఉద్యోగాలు కల్పించే దారులు వేశారు. గత ఐదేళ్ల పాలనలో తీసుకువచ్చిన పెట్టుబడుల కంటే ఇది ఎక్కువ..దీనిపై గర్వంగా చెప్పు కుంటున్నాం. రాబోయే సంవత్సరం నుంచి మూడో తరగతి నుంచే స్కూళ్లలో ఏఐని పాఠ్యాంశంలో చేర్చబోతున్నారు, ఇదంతా స్వర్ణాంధ్ర విజన్ 2047కు భాగం. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మానస పుత్రికలా భవిష్యత్ తరాల శ్రేయస్సు ఆలోచనలు 2047 వరకు ముందుచూస్తున్నాయి. జగన్‌రెడ్డి నాలుగు గోడల మధ్య ఉండి ప్రజలు, యువతను నిరుత్సాహపరిచే మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ 16 నెలల పెట్టుబడులు, విశాఖ టెక్ విప్లవం చరిత్రకు సాక్ష్యం.. చంద్రబాబు, లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఏఐ, డిజిటల్ టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకం**

గతంలో హైదరాబాద్‌కు ఐటీ రంగ మార్గదర్శకంగా చంద్రబాబు చేసినట్టు, నేడు ఏఐ, డిజిటల్ టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా మారబోతుంది. ఈ సంస్థలు, పెట్టుబడులు ఇంకా చాలా వస్తాయి. ఇందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. గతంలో జగన్‌రెడ్డి సొంత కుటుంబం కోసం 42 కోట్లు ఖర్చుపెట్టి లండన్ విహారయాత్రలు చేసినట్టు కాదు. నేడు ప్రతి ప్రయాణం పెట్టుబడులు తీసుకురావడానికి, రాష్ట్రంలో ప్లగ్ అండ్ ప్లే వాతావరణం సృష్టించడానికి, సంస్థలు 48 గంటల్లో స్టార్ట్ చేసుకునేలా ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేస్తున్నారు. చంద్రబాబు ‘ప్లగ్ అండ్ ప్లే’ చెప్పగానే జగన్ రెడ్డి ‘పీకి పారేస్తాను’ అని అంటున్నారు. గత ఐదేళ్ల పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారు. చంద్రబాబు పాలనలో ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ టెక్ రాకతో విశాఖ టెక్ విప్లవం మొదలైంది, అమరావతిలో బ్రహ్మాండంగా అభివృద్ధి, పోలవరం పూర్తి – ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ సేఫ్ హ్యాండ్స్‌లో, సుపరిపాలన తొలి అడుగుగా మారాయని స్పష్టం చేశారు.

# పోలీసుల్లో క్రీడా స్ఫూర్తి నింపేందుకే పోటీలు

**క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం - పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీల ప్రారంభించిన హోంమంత్రి అనిత**



అమరావతి(చైతన్యరథం): అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఐదురోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీ లను నిర్వహించటం చాలా సంతో షంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందేనని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడిం చారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ధ్యేయం

- **గత పాలనలో వ్యవసాయ మార్కెట్లను గాలికొదిలారు**
- **దళారీ వ్యవస్థను ప్రోత్సహించి రైతుల పొట్టకొట్టారు**
- **టీడీపీ హయాంలోనే ఏఎంసీల బలోపేతం**
- **మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



కొండపి(చైతన్యరథం): అన్నదాతల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సోమవారం సింగరాయకొండలో వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ల బలోపేతం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని సింగరాయకొండ, టంగుటూరులో ఉన్న జామాయిల్ తోటలను వేలం వేసి ఆ సొమ్మును వ్యవసాయ మార్కెట్ కమిటీకి జమ చేయాలనే తీర్మానాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొండపి వ్యవసాయ మార్కెట్ల, గోడౌన్ల అభివృద్ధికి కృషి చేశారన్నారు. గత జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల నిర్వహణ గాలికి వదిలేసి దళారులను ప్రోత్సహించి రైతుల పొట్ట కొట్టిందన్నారు. మామిడి, మిర్చి, ఉల్లి పంటలకు ధరలు పతనమైనప్పుడు కూట మి ప్రభుత్వం మద్దతు ధరతో రైతులను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాణ్యమైన, విత్తనాలు ఎరువులు అందించడం మూలాన రాష్ట్రంలో పంటల దిగుబడులు పెరిగాయన్నారు. రైతులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు తీసుకుపోయే విధంగా వ్యవసాయ డ్రోన్లు, వ్యవసాయ పనిముట్లు రాయితీపై అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6000 కలుపుకొని అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20,000 చెల్లిస్తున్నామని మొదటి విడత 6000 ఇచ్చామని మిగతా రెండు విడతలు కూడా త్వరలో విడుదల చేస్తామన్నారు. రైతుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

# సోదరి భువనేశ్వరికి అవార్డు గర్వకారణం

**- ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ**



విజయవాడ (చైతన్యరథం): తన సోదరి నారా భువనేశ్వరికి 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డు లభించటం ఆమె ప్రతిభకు నిదర్శ నమని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ కొనియాడా రు. భువనేశ్వరికి లండన్‌కు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డును ప్రకటించింది. అవార్డు పై రామకృష్ణ స్పందిస్తూ సోమవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నందమూరి ఇంట మహాలక్ష్మి, నారా వారి గృహలక్ష్మి, మహిళా లోకానికి ప్రియమైన ఆడపడుచు నారా భువనేశ్వరికి అవార్డు రావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆమె ప్రజలకు, సమాజానికి అందిస్తున్న సేవలు, ఎన్టీఆర్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా అనాథ పేద పిల్లలను చేరదీసి వారందరికీ ఉచితంగా విద్యను అందించ దం వంటి సేవలు వెలకట్టలేనివన్నారు. మరోవైపు హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి అత్యుత్తమ్మ అవార్డును అందించాలని నిర్ణ యించటం ఆమె సేవలకు నజరానా అని పేర్కొన్నారు. ఈ అవార్డు గతంలో దేశానికి, సమాజానికి వెలకట్టలేని సేవ లందించిన దివంగత రాష్ట్రపతి, మిసైల్ మెన్ అబ్దుల్ కలాం, కిరణ్ బేడీ వంటి ప్రముఖులు అందుకున్నారని, వారి సరసన తమ సోదరి నిలవటం నందమూరి, నారా కుటుంబాల ప్రతిష్ఠ ను మరింత ఇనుమడింప చేశారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు' అనే పిలుపు ను స్ఫూర్తిగా తీసుకున్న తన సోదరి ఇటువంటి ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక కావటం ఎంతో గర్వకారణమన్నారు. భవిష్య త్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ సేవారంగంలో.. ప్రజా సేవలో చరిత్రలో తనకంటూ ఓ సువర్ణాధ్యాయాన్ని లిఖించుకో వాలని ఆకాంక్షించారు.

# చెవిరెడ్డి అనుచరుడిపై ఫిర్యాదు

- **రీ సర్వే పేరుతో మోసం..**
- **వీఆర్వోతో కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్**
- **భూమి కబ్జాకు వైసీపీ నేతల యత్నం**
- **ప్రజావినతుల్లో బాధితుల గోడు**

మంగళగిరి (చైతన్యరథం): తిరుపతి జిల్లా వేదాంతపురానికి చెందిన పద్మావతి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చారు. తమ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుచరుడు జనార్ధన్ యాదవ్ గత ప్రభుత్వంలో సర్ణముఖి నది పరివాహక ప్రాంతమైన సర్వే నెం.250లో ప్రభుత్వం ఇచ్చిన పట్టా లను ఇల్లు వేయకుండా అడ్డుకున్నాడు. మహిళలను, పేదలను తరిమేసి వారి భూమిని కబ్జా చేశాడు. ఆ భూములు విక్రయాలు జరిపి కోట్ల రూపాయలు సంపాదించాడు. అతడిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఏపీ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ కొల్లు పెద్దిరాజులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

**వీఆర్వో అండతో ఆన్‌లైన్‌లో అక్రమ రిజిస్ట్రేషన్**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన శంకరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.295/9లో య.1.22 సెంట్ల భూమి ఉంది. అందులో 0.60 సెంట్ల భూమిని తమకు మేనత్త తన భార్య పేరు మీద రిజిస్ట్రార్ చేసింది. దానిలో 0.30 సెంట్ల భూమిని తమ పేరు మీద రిజిస్ట్రార్ చేసింది. తన భార్య మరణానంతరం ఆ భూమి మొత్తం 0.90 సెంట్లు తన పేరు మీద ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సిఉంది. కానీ రీ సర్వేలో ఆ భూమి మొత్తం ఏకపక్షంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చలిచమ సాంబశివరావు.. దొడ్డ వరం వీఆర్వోతో కుమ్మక్కై గత ప్రభుత్వంలో అక్రమంగా ఆన్‌లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దీనిపై వీఆర్వోని ప్రశ్నించగా ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరిస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.



**భూమి ఆక్రమణకు యత్నం**

తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం సంజీవరాయ పురం గ్రామానికి చెందిన స్వర్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాతల కాలం నుండి స్వాధీన అనుభవంలో ఉన్న సర్వే నంబర్ 206/4లో గల 2 ఎకరాలు 0.09 సెంట్ల భూమి ఉంది. దానిపై వైసీపీ జడ్పీటీసీ ఢిల్లీ రాణి భర్త భానుకుమార్‌రెడ్డి, కె. చంద్రశేఖర్‌రెడ్డి, బ్రహ్మయ్య కుమారుడు సాయికుమార్ తప్పుడు వేలు ముద్రలతో సృష్టించిన స్టాంప్ పేపర్లను చూపుతూ అక్రమంగా ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. తమను భూమి దగ్గరికి రాకూడ దని బెదిరిస్తున్నారు. దీనిపై తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు లేవు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు**

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన పిచ్చయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రి ఇంటూరి యర్రయ్య పేరు మీద ప్రకాశం జిల్లా పొదిలి మండలం సూదన గుంట గ్రామంలో సర్వే నెం.214లో ఎ.4.54 పొలం కలదు. ఈ భూమికి సంబంధించిన పాస్‌బుక్‌ల కోసం మండల తహసీల్దార్ కార్యాలయంలో అప్లై చేస్తే ఇవ్వలేదు. తమ పొలాన్ని తూము చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమిం చుకుని పాస్‌బుక్‌లు రానివ్వడం లేదు. పొలం దగ్గరికి రానివ్వ కుండా భయపెడుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమి అక్రమ రిజిస్ట్రేషన్**

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టకు చెందిన వెంకటేశ్వర్‌రావు గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.1446/2-సీ ఉన్న0.42 1/2 సెంట్లు, 0.18 1/2 సెంట్లు తమ తండ్రి పిచ్చయ్య కొన్నారు. అదే సర్వే నెం. 0.24 వెంకటస్వామి కొన్నా డు. ఈ 0.24 సెంట్లు ప్రభుత్వ నీటి కాలువకు తూర్పున 14 సెంట్లు, పడమర 10 సెంట్లు అని ఉండగా తప్పుడు రిజిస్ట్రేషన్ తో కాలువకు తూర్పున 14 సెంట్లను రిజిస్టర్ చేసుకోకుండా తమ 0.18 1/2 సెంట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దానికి కంచె వేయడంతో 0.42 1/2 సెంట్లు గల తమ భూమిలోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. దీనిపై ఒంటిమిట్ట తహసీ ల్దార్ ఫిర్యాదు చేస్తే ఆ పొలం తమదే అని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అతను పట్టించుకోవడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూములకు పాస్‌బుక్‌లు ఇప్పించాలి**

అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామాని కి చెందిన రాజాన శ్రీరామమూర్తి, రామజోగినాయుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ మేనత్త యితంశెట్టి ఎరుకమ్మ 1959లో రిజిస్టర్ దస్తావేజు నం.337/1959 ద్వారా మొత్తం 1.82 ఎకరాల భూమిని గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా తమ తండ్రి పోతురాజుకు ఇచ్చారు. అయితే ఈ భూమిలో సగభాగం మాత్రమే రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాగా, మిగిలిన భూములు ఇప్పటి వరకు నమోదు కాలేదు. దీని వలన తమ కుటుంబం అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాలు వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు పొందలేకపోతున్నాం. తమ భూములను రికార్డుల్లో నమోదు చేసి పాస్‌బుక్స్ జారీ చేయాలని కోరారు.

**భూ సమస్యను పరిష్కరించాలి**

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు గ్రామానికి చెందిన శివారెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామం లో తమకు 2.32 సెంట్ల భూమి ఉంది. 1బీ నిలిచిపోయింది. దీని కోసం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే టెక్నికల్ ఇష్యూ అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తమ సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

# దేశ ఆర్థిక ప్రగతిని మార్చేలా జీఎస్టీ సంస్కరణలు

- పన్ను తగ్గింపులతో సామాన్యులకే ఎక్కువ మేలు
- వైద్య పరికరాలు, వ్యవసాయ యంత్రాలపై ఆదా
- అవగాహన సదస్సులో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి కీలకంగా మారనుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బందరు బోనంజా షాపింగ్ ఫెస్టివల్‌ను జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరా వుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో వివిధ వస్తువులపై ఎంత శాతం తగ్గింపును అందిస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ పేరుతో పెద్దఎత్తున పన్ను తగ్గింపులు ప్రకటించడం హర్షణీయం. ఇది సాధారణ కార్యక్రమం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు అన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామం. మందులపై 18% నుంచి 5%కు తగ్గింపు, ప్రాణాంతక వ్యాధుల మందులపై 12% నుంచి 0%కు జీఎస్టీ తగ్గింపు పేదలకు మరింత తోడుగా నిలుస్తుందన్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై 18% జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం ప్రజల జీవన ప్రమాణాలను మరింతగా పెంచుతుందన్నారు. గతంలో లక్ష రూపాయల పాలసీ తీసుకుంటే 18,000 ట్యాక్స్‌గా పోయేది, ఇప్పుడు ఆ మొత్తమంతా ప్రజల చేతిలోనే మిగిలిపోతోందన్నారు. వ్యవసాయ పరికరాలపై కూడా ఈ ప్రభావం భారీగా ఉంటుందన్నారు. ట్రాక్టర్లలో 40,000 నుంచి 80,000 రూపాయల వరకు ఆదా అవుతుంది. డ్రోన్లపై రూ.10 లక్షల విలువ ఉన్నప్పుడు దాదాపు 60,000 రూపాయల వరకు తగ్గింపు లభిస్తోంది. ఏసీలు, ఫ్రిజ్‌లపై 10% వరకు ఆదా అవుతుంది. కార్లపై జీఎస్టీని 28% నుంచి 18%కి తగ్గడంతో సామాన్యులకు సొంత కారు కల సులభతరం అవుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో ఈ కార్యక్ర మంపై అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కృష్ణా జిల్లాలో మూడు రోజుల పాటు ప్రత్యేక అవగాహన సదస్సులు కొనసాగుతాయని తెలిపారు. 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలులో భారీ బహిరంగ సభ జరుగుతుం దని, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా అభినందన కార్యక్రమాలు చేపట్టినటు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ మాట్లా డుతూ జీఎస్టీ తగ్గింపుతో సాధారణ ప్రజలకు పెద్ద ఊరట లభిస్తోంది. వ్యాపారులు కూడా పారదర్శకంగా వ్యవహరించేందుకు ఇది ప్రోత్సాహాన్ని స్తోందని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మోదీ నిర్ణయం దేశ ఆర్థిక పురోగతికి దోహదం చేస్తుందని తెలిపారు.

# 2030 నాటికి టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

- ఆసియాలోనే ముందు వరుసలో నిలిపేలా కృషి
- ఉదయ్‌పూర్‌లో రెండురోజుల పర్యాటక సదస్సులు
- అక్టోబర్ 14, 15 తేదీల్లో నిర్వహణకు సిద్ధం
- పాల్గొననున్న మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటకంలో రాష్ట్ర విజన్‌పై ప్రజంటేషన్

అమరావతి (చైతన్యరథం): దేశంలో పర్యాటక రంగం అభివృ ద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమ లుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్‌కు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యద ర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట వెళ్లనున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభి వృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్‌పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భం గా జాతీయ మిషన్ కింద ఏపీ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టు బడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అను గుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పనిచేస్తున్న తీరుపై ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్య స్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగ స్వామ్యంతో ఛాలెంజ్ మోడ్‌లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థ వంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభు త్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించ నుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపా యాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం



పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించా మని, రెండు రోజుల ఉదయ్‌పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గూగుల్ అడుగుతో విశాఖలో టెక్ విప్లవం

- డిజిటల్ రాజధానిగా అవతరించబోతోంది
- సీఎం చంద్రబాబు దూరదృష్టితో పెట్టుబడులు
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్‌కి మైక్రోసాఫ్ట్ రాక గేమ్‌చేంజర్ అయితే, విశాఖకు గూగుల్ రాక భవిష్యత్ గేమ్ చేంజం అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలే లక్ష్యమని పేర్కొన్నారు. గూగుల్ సంస్థ విశాఖపట్నంలో భారీ పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రంలో టెక్ విప్లవం ప్రారంభమైందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. విశాఖ ఏఐ, డిజిటల్ సిటీగా రూపుదిద్దుకుంటుందని, విశాఖ నగరం కేవలం సిటీ ఆఫ్ డెస్టినీగానే కాకుండా, త్వరలో ఏఐ, డిజిటల్ సిటీకి రాజ ధానిగా నిలుస్తుందని చెప్పారు. డిజిటల్ ఇండియాలో ఏపీ కీలక పాత్ర పోషించనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబా బు మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్‌కు తీసుకురావడం ద్వారా ఆ నగరం ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చారు.. ఇప్పుడు అదే మార్గంలో విశాఖపట్నం పయనిస్తోందని పేర్కొన్నారు.

**గూగుల్ పెట్టుబడులు చరిత్రలో మైలురాయి**

గూగుల్ సంస్థ రూ.87,500 కోట్లతో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌ను విశాఖలో నిర్మించనుండడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అభివర్ణించా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ పారదర్శక విధానాల వల్ల సిం గపూర్, అమెరికా వంటి దేశాల్లో పెట్టుబడి దారులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. దీని ఫలితంగా గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. భూముల కేటా యింపు నుంచి పవర్ సప్లై వరకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని తెలిపారు.

# ఖరీఫ్‌లో 30 లక్షల టన్నుల బియ్యం సేకరణ

- రైతుకు కనీస మద్దతు ధర ప్రభుత్వ లక్ష్యం
- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాల యంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఎఫ్‌సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 % బ్రోకెన్‌తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఏపీ అని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు.

గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్ధతను తెలియ జేసిందని వివరించారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్‌కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు.

**పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ**

భారత ఆహార సంస్థ ద్వారా ప్రతినెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్‌ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం కింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలుత నిర్వహించిన సమీక్షలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించారు.

రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చేలా చర్చించారు. ఈ సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయకుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం

**●విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచనుంది**

**●గూగుల్ టెక్ సంస్థ రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామం**

**●ఏపీ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుంది : ఎమ్మెల్యే కోండ్రు**



రాజాం (చైతన్యరథం): ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారన్నారు.ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందన్నారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తుంది. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే, వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగింది. ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయి. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయి. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకురావడం జరిగింది. ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయి. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించబోతోంది. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచింది. దాంతో సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుంది. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు.

# తగ్గిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన : నాగజగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్‌గా ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రతి కుటుంబానికి 15000 ఆదా వచ్చే విధంగా పన్నులు గతంలో కంటే తగ్గించడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలుగుతుందని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. జీఎస్టీపై అవగాహన కలిగించడానికి 84వ వార్డులో మాజీ కౌన్సిలర్ కుప్పిలి జగన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 30 కుటుంబాలకు జీఎస్టీ ప్రయోజనాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ వివరాలను ప్రజలకు వివరించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొని ప్రతి కుటుంబానికి ఇంటింటికి తిరిగి గతంలో జిఎస్టి 18 శాతం ఉన్న దాని నుండి 5 శాతానికి తీసుకురావడం వల్ల సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు జీఎస్టీ 2.0తో ఉపశమనం కలుగుతుందని ప్రజలకు వివరించాలని తెలిపారు. నిత్యవసరాలు, మందులు, ఆరోగ్య భీమా, రెడీమేడ్ వస్త్రాలు, వినోదం, ఆటోమొబైల్, రవాణా తదితర అన్ని రంగాల్లో జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి 25 వేల నుండి 40,000 వరకు తగ్గే అవకాశం ఉంటుందని, అలాగే నిత్యవసర ధరలలో పాలు, పాల ప్రదార్థాలు, నెయ్యి, నూనెలు, సబ్బులు, షాంపూలు, డిటర్జెంట్లు తదితరులపై గతంలో 12 శాతం నుండి 18 శాతానికి ఉండేదని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 5 శాతానికి తీసుకురావడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగిందని నాగ జగదీష్ అన్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తే చిటికెలో పట్టేస్తాం !

**● చెక్‌పోస్టుల్లో 24 గంటలు ర్యాపిడ్ కిట్లుతో నిరంతరం నిఘా... థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్**



విశాఖపట్నం (చైతన్యరథం): పేదల కోసం ప్రభుత్వం అందించే పిడిఎఫ్ బియ్యం.. రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్‌లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు. అయితే.. తనిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యంపై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..

పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు.

**విశాఖలో మూడు చెక్ పోస్ట్‌లు.. 24/7 నిఘా**

ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్‌లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారు.

**ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునేలా..**

కాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు.

# సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్‌పై ఎమ్మెల్యే కూన అవగాహన



అముదాలవలస (చైతన్యరథం): జీఎస్టీ 2.0 తో పేద ప్రజలకు మరియు మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆముదాలవలసలో సోమవారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆముదాలవలస పట్టణంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తగ్గించిన జీఎస్టీ ప్రకారం కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నూతన జీఎస్టీ విధానం ప్రకారం రేట్లు అమలవుతున్నాయో లేదో ప్రజలు తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలని వ్యాపారులు తప్పుడు జీఎస్టీ బిల్స్ వేస్తే సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలలో పన్నుల చెల్లింపు పట్ల అవగాహన పెంచడం, తగ్గించిన జిఎస్టి వలన ప్రజలకు ఎంతో మేలని జీఎస్టీ 2.0 ఫలాలు అందరికీ దక్కాలని పారదర్శకమైన వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని తెలిపారు. జీఎస్టీ 2.0 ద్వారా దేశ, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు ఆత్కాలికంగా తగ్గినప్పటికీ భవిష్యత్తులో ప్రజలు కొనుగోలు శక్తి పెరగడం వలన దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక వనరులు పెరిగి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు నిబద్ధతతో పన్నులు చెల్లించి సమాజాభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాణిజ్య శాఖ అధికారులు, వ్యాపార ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు దూరదృష్టతో మరో సైబరాబాద్ కానున్న విశాఖ మహానగరం

**●రాష్ట్రాభివృద్ధి దూర దృష్టి కలిగిన చంద్రబాబునాయుడుతోనే సాధ్యం : ఎమ్మెల్యే మామిడి**



పాతపట్నం (చైతన్యరథం): 87,500 కోట్ల పెట్టుబడితో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌గా గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు కానుండడంతో హర్షం వ్యక్తం చేశారని నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు, ఐటి, ఏఐ, టెక్ వంటి కంపెనీలు వరుసగా రాష్ట్రానికి రానుండడంతో సోమవారం ప్రెస్ నోట్ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే దార్శనికత కలిగిన నిబద్దతగల నాయకుడైన చంద్రబాబునాయుడుతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కొనియాడారు. అలాగే గూగుల్ వంటి సంస్థ రాకతో మరో సైబరాబాద్‌గా విశాఖ మహానగరం అవతరించనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే దుష్ట శక్తులు ఎన్ని పన్నాగాలు పన్నిన రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరు తరం కాదని అన్నారు.

## నూతన గోదాముల నిర్మాణానికి శ్రీకారం : ఎంపీ లావు

పల్నాడు (చైతన్యరథం): గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని ఏపీ ఎఫ్.సి.ఐ అధ్యక్షులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్‌లో 30 లక్షల ధాన్యం సేకరించాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. రబీలో కూడా గత సంవత్సరం 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని... ఈ సంవత్సరం కూడా ధాన్యం సేకరణ పెంచేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాలో ఎఫ్‌సీఐ అధ్వర్యంలో నూతన గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కూడా గోదాముల నిర్మించేందుకు ఎఫ్.సి.ఐ ముందుకు వచ్చిందని... ప్రభుత్వం తరుపున స్థలాలను అందిస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌సీఐ గోదాముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని భావిస్తోందన్నారు. గోదాముల ద్వారా 45 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. ఎఫ్‌సీఐ మెంబర్లు 15 నుంచి 20 రోజుల లోపల గోదాముల పరిశీలనకు వెళ్తారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## బుచ్చి అప్పారావు అడుగుజాడల్లో నడవాలి : మంత్రి కొండపల్లి

గంట్యాడ (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, తాటిపూడి రిజర్వాయర్ సాధకులు శ్రీ గొర్రిపాటి బుచ్చి అప్పారావు అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడిచినప్పుడే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తాటిపూడి జలాశయం వద్ద ఏర్పాటు చేసిన బుచ్చిఅప్పారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవల్లో గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహోన్నతమైన వ్యక్తి బుచ్చిఅప్పారావు అని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పోరాట తత్వంతో రిజర్వాయర్ సాధనకు కృషిచేసి ఎన్నో తరాలవారు గుర్తించుకునేలా జలాశయం నిర్మాణం చేపట్టారన్నారు. సుమారు 20 వేల ఎకరాలకు సాగునీటిని, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో తాగునీటి సమస్యలను దూరం చేశారన్నారు. అనంతరం బుచ్చి అప్పారావు కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు.



## దక్షిణ తమిళనాడు తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం

విజయవాడ (చైతన్యరథం): కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి సగటున 0.9కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీంతోపాటు నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న దక్షిణ తమిళనాడు తీరం మీదుగా మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వీటి ప్రభావంతో మంగళవారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోనూ అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.



## సంగం డైరీ పాల ఉత్పత్తుల దుకాణాన్ని ప్రారంభించిన సత్యప్రభ

ప్రత్తిపాడు (చైతన్యరథం): ఒమ్మంగి గ్రామంలో సంగం డైరీ పాల ఉత్పత్తుల దుకాణం ప్రారంభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ వ్యాఖ్యానించారు. ఒమ్మంగి గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకురాలు సుంకర భవాని సంగం డైరీ పాల ఉత్పత్తుల దుకాణాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం భవానిని అభినందిస్తూ, వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దుకాణ యజమాని భవాని మాట్లాడుతూ... "మా దుకాణంలో పాల ఉత్పత్తులు, స్వీట్స్, పాలు, పెరుగు, ఎస్సీ, పాల ఉత్పత్తులు, రాగి, జొన్న లడ్డులు.. మలయ్ లడ్డూ వంటి నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు పాల్గొన్నారు



## సూపర్ జీఎస్టీ అమలతో నిర్మాణ ఖర్చులు తగ్గుదల

**● కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

కాకినాడ (చైతన్యరథం): సూపర్ జీఎస్టీ అమలతో నిర్మాణ ఖర్చులు భారీగా తగ్గాయని ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు రేచర్లపేట ప్రాంతం నందు పర్యటించి జీఎస్టీ నూతన విధానాన్ని స్థానిక ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జీఎస్టీ 2.0 అమలు చేయడం జరుగుతుందని, జీఎస్టీ స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, అంబటి చిన్న, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, దేవు జయలక్ష్మి, వీరమరెడ్డి వెంకటలక్ష్మి, బొడ్డపల్లి నాని, చిట్నీడి దారా ప్రసాద్, బొంతు సత్యనారాయణ ప్రసాద్, గాది శివరామకృష్ణ, బత్తిన ఉమా, పులుగు దేవయాని, బత్తుల భవాని, సందక బాలకృష్ణ, కర్నీడి వర ప్రసాద్, లాలు, కనితి నాగలక్ష్మి, శాస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్టీతో సూపర్ సేవింగ్స్

**● నూతన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వై జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. పుష్కర ఘాట్ వద్ద పొదుపు సంఘాల మహిళలతో స్వదేశీ వస్తువుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.8 వేల కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గాయని.. తద్వారా ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వానికి వచ్చే రాబడిని కాదనుకుని కేవలం ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా శ్లాబులను సవరించి రెండు శ్లాబుల క్రింద తీసుకురావడం జరిగిందన్నారు. జీఎస్టీలో శ్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషధాలు జీఎస్టీ నుండి పూర్తిగా మినహాయించారన్నారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా ప్రీమియంపై 18 శాతం ఉన్న జీఎస్టీ సున్నా శాతం అయిందన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్ధిని ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అన్ని శాఖల అధికారులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కూటమి నేతలు కూడా సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా కరపత్రాల ద్వారా నగర ప్రజలకు విస్తృత అవగాహన కలిగిస్తున్నారన్నారు. అలాగే దేవీ చౌక్ మెడికల్ దుకాణాల వద్ద సామాన్యులకు అవగాహన కలిగించేలా తగ్గింపు ధరలను ప్రదర్శించడం హర్షణీయమన్నారు. సూపర్ జీఎస్టీ అనేది కేంద్రం పేద, మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన దసరా, దీపావళి కానుకగా మరోసారి అభివర్ణించారు. కేంద్రం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ 2.0 అమలుతో ప్రజలకు ఊరట లభిస్తోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయన్నారు. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుందన్నారు. భారతీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములైనట్టేనని.. కావున ప్రతిఒక్కరూ మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## మరో 15 ఏళ్లు కూటమిదే అధికారం : పరిటాల శ్రీరామ్

**● రాజానగరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన యువనేత**



రాజానగరం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, మునికూడలి గ్రామం సోమవారం ఉత్సవ వాతావరణంలో నిండిపోయింది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం (ఎన్.డి.ఎ.) రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, మరో 15 ఏళ్లపాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానిదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. కూటమి పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తులబల రామకృష్ణతో కలిసి, రూడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి బొబ్బిలంక నుంచి మునికూడలి వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.

ఎన్టీఆర్ ది ఓ చరిత్ర – బొడ్డు వెంకటరమణ చౌదరి

రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ... ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు, ఆయనో చరిత్ర అని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోతారని కొనియాడారు. టీడీపీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పార్టీ నాయకులు తెలిపారు.

## ప్రధాని పర్యటనను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): జీఎస్టీ ఉత్సవ్‌లో భాగంగా కర్నూల్లో ఏర్పాటుచేసిన రోడ్ షో, బహిరంగసభకు స్వయంగా దేశ ప్రధాని మోదీ తరలిరానున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని మూడుపార్టీల నేతలు విజయవంతం చేయాలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆయన సోమవారం పత్తిపాడు శాసనసభ్యులు కే.ఈ.శ్యాంబాబు (శ్యాంకుమార్), ఇతర నాయకులతో కలిసి నియోజకవర్గ కూటమి శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

**సంక్షేమపథకాలపై విస్తృత ప్రచారం మనందరి బాధ్యత..**

ఆర్థిక సమస్యలున్నా కూడా ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, మన నాయకుడు అమలుచేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీశక్తి, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ అమలు, దీపం 2.0 పథకాలతో పాటు, దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని ప్రత్తిపాటి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటోడ్రైవర్లకు ఇటీవలే రూ.15వేల చొప్పున 2.96లక్షల మందికి రూ.440కోట్ల వరకు చంద్రబాబు అందించారన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, త్వరలోనే నిరుద్యోగ భృతి కూడా అమలు చేయనున్నారన్నారు.

**టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం అందిస్తారు..**

కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషిచేసిన ప్రతి ఒక్కరికీ మన నాయకులు తప్పక న్యాయంచేస్తారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు కాస్త ఆలస్యమైనా టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం పెడతారుగానీ, పస్తులుంచరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మూడుపార్టీల శ్రేణులు ప్రజల సంతృప్తిని గమనించాలని, ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారిని ఆయా పార్టీలు ఎప్పటికీ వదులుకోవని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలతో నాయకత్వాన్ని బలహీనపరిస్తే అంతిమంగా అందరం నష్టపోతామని, ఫలితంగా ప్రజలు.. రాష్ట్రం కూడా నష్టపోతాయన్నారు. మూడుపార్టీల శ్రేణులు ఓర్పుతో ఉండి ప్రధాని రోడ్ షో, బహిరంగసభను దేశం గర్వించేలా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సమావేశంలో పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యాంకుమార్ (శ్యాంబాబు), తాడేపల్లి గూడెం టీడీపీ ఇన్ ఛార్జ్ వలవల బాబ్జీ, టీడీపీ, బీజేపీ, జనసేన కీలక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0తో పేద,మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం ఎన్టీఆర్ స్టేడియంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్లా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను సందర్శించి, అక్కడ ప్రదర్శించిన వస్తువుల ధరల తగ్గింపును పరిశీలించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీఎస్టీ 2.0 పన్ను సంస్కరణలు సామాన్య ప్రజల జీవన స్థాయిని మెరుగుపరచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయాలు. పన్ను రేట్ల తగ్గింపుతో నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గి, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభిస్తోందన్నారు. "ఇప్పటి వరకు జీఎస్టీ నాలుగు స్లాబ్‌లలో (5%, 12%, 18%, 28%) ఉండేది. తాజాగా కేంద్ర ప్రభుత్వం దీన్ని రెండు స్లాబ్‌లకు పరిమితం చేసింది. ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా 99% వస్తువులను 5% స్లాబ్‌లోకి చేర్చారు. అదనంగా, హెల్త్ ఇన్సూరెన్స్‌పై పన్నును పూర్తిగా తొలగించడం ద్వారా సామాన్యులకు వైద్య ఖర్చులు తగ్గాయి. ఇది నిజమైన ప్రజానుకూల నిర్ణయం" అని ఎమ్మెల్యే గళ్లా మాధవి కొనియాడారు. ప్రజలు పాత ధరలు కాకుండా కొత్త జీఎస్టీ తగ్గింపు రేట్ల ప్రకారం వస్తువులను కొనుగోలు చేస్తున్నారో లేదో పరిశీలించుకోవాలి. అవగాహన కలిగిన వినియోగదారుడే బలమైన ఆర్థిక వ్యవస్థకు మూలాధారం" అని గళ్లా మాధవి పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రతి కుటుంబం ఆర్థికంగా లాభపడేలా అందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

## రాబందుల శాంతియాత్రలా వైసీపీ ధర్నాలు : చీఫ్ విప్ జీవీ

**●వేలమంది అమాయకుల ప్రాణాలు తీసి ఇప్పుడు నాటకాలు**

**●జనార్దన్‌రావు అక్రమాలు మొదలైందే జగన్ హయాంలో**

**●కల్తీ మద్యం వ్యవహారంలో వైసీపీ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ధ్వజం**



వినుకొండ (చైతన్యరథం): కల్తీ మద్యం పేరిట రాష్ట్రంలో వైసీపీ ధర్నాలు రాబందుల శాంతియాత్రను తలపించినట్లుగా ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. 2019 నుంచి 2024 మధ్య ప్రజల ప్రాణాలను పీక్కుతున్నది ఎవరో అందరికీ తెలుసన్నారు. ఆ ఐదేళ్లలో 32 వేలమంది మరణాలు, 35 లక్షలమందికిపైగా ఆస్పత్రుల పాలవ్వడం, కిడ్నీ, లివర్ కేసులు 30 శాతానికి పైగా పెరగడం నాటి పరిస్థితులకు నిదర్శనమని మండిపడ్డారు. సిట్ విచారణలో నాటి అక్రమాలు, అరాచకాలపై ఆధారాలతో సహా అడ్డంగా దొరికారని తెలిపారు. ఇప్పుడు వాటిని కప్పిపుచ్చుకోవడానికే లేనిపోని రాద్ధాంతాలు, వారికి అలవాటైన అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యం అంటూ వైసీపీ చేస్తున్న విమర్శలు, పోరుబాటపై సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ మేరకు స్పందించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. వైసీపీ మద్యం అక్రమాలపై ముందుంది మొసళ్ల పండగని హెచ్చరించారు. సిట్ తర్వాత ఇప్పటికే ఈడీ రంగప్రవేశం చేసిందని, వైసీపీ కోరుకుంటున్నట్లుగా సీబీఐ కూడా రావడం, వాళ్లనే జైలులోకి నెట్టడం ఖాయమన్నారు. కల్తీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు చెప్పిన దాని ప్రకారం కల్తీ మద్యం తయారు జరిగింది వైసీపీ హయాంలోనే, దాని వల్ల లబ్ధి పొందింది కూడా ఆ పార్టీ నాయకుడు జోగి రమేష్ అని చెప్పినా కూడా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలని మండిపడ్డారు. వైసీపీ బరితెగింపు ప్రచారాలకు ఇది మరో ఉదాహరణ అని చెప్పారు. అసలు విషయం ఏంటంటే కల్తీ మద్యం కేసులో నేడో రేపో జగన్‌రెడ్డి అరెస్టు ఖాయమని, అది సిట్ చేస్తుందా? ఈడీ చేస్తుందా? సీబీఐ చేస్తుందో రాష్ట్ర ప్రజలే చూస్తారన్నారు. ఈలోపు సానుభూతి కోసం అరెస్టును ఆలస్యం చేయడం కోసం చిల్లర నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 రూపాయలు ఉన్న మద్యం సీసాను రూ.300కి అమ్ముకున్న బొల్లా బ్రహ్మనాయుడు కూడా దీంట్లో మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో బెల్టు షాపులతో సమాంతర మద్యం వ్యవస్థను నడిపించింది బొల్లా బ్రహ్మనాయుడు కాదా అని ప్రశ్నించారు. సరఫరా చేసిన కల్తీ మద్యం మీద కూడా సీసాకు ఇంతని బీ ట్యాక్స్ వసూలు చేసిన విషయాన్ని మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు.

## దొంగ మద్యం వ్యాపారంలో జగన్ హస్తం ఉంది : కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలో వున్న ప్రముఖ వైసీపీ నాయకులందరితో పాటు దేవినేని అవినాష్, పేర్ని నాని, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ హస్తం దొంగ మద్యం వ్యాపారంలో ఉందని, ఈవిషయం త్వరలోనే బయటపడి వీరికి శిక్ష పడటం ఖాయమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్-బేరం పార్క్ వద్ద గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ దొంగ మద్యం పేరుతో వైసీపీ ఆడిన డ్రామాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైసీపీ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దొంగచాటుగా దొంగ మద్యం అమ్మించిన వైసీపీ మరో కొత్త డ్రామాకు తెర తీసిందన్నారు. గత వారం రోజులుగా వైసీపీ నాయకులు దొంగ మద్యం పేరుతో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని అల్లరి చేయటానికి ప్రయత్నించి విఫలం చెందిందన్నారు.ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దొంగ మద్యాన్ని ఎక్కడిక్కడ కట్టడి చేశామన్నారు. వైసీపీ నాయకులు సౌతాఫ్రికాలో ఒక గదిలో దొంగ మద్యం ఏ విధంగా తయారు చేస్తున్నారో అదే విధంగా ఇబ్రహీంపట్నంతో పాటు రకరకాల ప్రదేశాలలో తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ దొంగ మద్యం డ్రామాను ఎన్డీయే కూటమి నాయకులు కట్టడి చేయటమే కాకుండా..దొంగ మద్యం వెనక వున్న నేరస్తులను బయటి తీసుకురావటం జరిగింది. ఈ కేసులో పట్టుబడిన ఎ1 ముద్దాయి వైసీపీకి బాగా కావాల్సిన వ్యక్తి...ఆ వ్యక్తి వెనక వైసీపీ గజదొంగలు, బందిపోట్లు అందరూ వున్నారన్నారు. ఈ కేసులో వైసీపీ ముఖ్య నాయకుల్లో ఒక పేరు బయటికి వచ్చిందని, మిగిలిన వారందరి పేర్లు త్వరలో బయటికి వస్తాయన్నారు. ఇక్కడ దొంగ మద్యం వ్యాపారం 2022 నుంచి ఇక్కడ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో దొంగ మద్యం వ్యాపారం చేయాలనుకున్న వారి కుట్రలు అన్ని బయటికి వస్తున్నాయని తెలిపారు. ఈ గజదొంగలకు ముఠా నాయకుడు ఎమ్మెల్యే జగన్ రెడ్డి హస్తం కూడా వుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే జగన్‌రెడ్డి షేర్ ఎంతో, వైసీపీ నాయకుల షేర్ ఎంతో తెలుతుందని, తప్పకుండా వాళ్లకి శిక్ష పడుతుందన్నారు. వైసీపీ ఎమ్మెల్యే జగన్‌రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల్లో ఓడిపోవటం ఖాయమన్నారు.

## వాడరేవు బీచ్‌లో తీవ్ర విషాదం... ఈతకు దిగి ముగ్గురు మృతి



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు బీచ్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సముద్రంలో ఈతకు వెళ్ళి ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. బీచ్‌లో ఐదుగురు గల్లంతవ్వగా ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఇద్దరి కోసం గాలింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వాడరేవు బీచ్‌కు చేరుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మృతులు విజయవాడ, ఇబ్రహీం పట్నం, సూర్యారావు పేటకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు సాయి మణి దీప్ , జీవన్ సాద్విక్, శ్రీ సాకేత్‌లుగా గుర్తించారు. గల్లంతైన మరో ఇద్దరు బాపట్లజిల్లా వేటపాలెం మండలం వడ్డే సంఘానికి చెందిన గౌతమ్ (15), షరాన్ (18)ల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వచ్చిన యువకులు రాకాసి అలల తాకిడికి రెండు వేరు వేరు ప్రమాదాలలో ఐదుగురు యువకులు సముద్రంలో గల్లంతయ్యారు. విజయవాడ, ఇబ్రహీంపట్నంకు చెందిన విట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకుంటున్న మొత్తం ఏడుగురు స్నేహితులు ఆదివారం (అక్టోబర్ 12) కావడంతో సరదాగా గడిపేందుకు వాడరేవుకు వచ్చారు. వీరిలో ఎంటెక్ చదువుతున్న సాయి మణి దీప్ (19), జీవన్ సాద్విక్, శ్రీసాకేత్ సముద్రంలో గల్లంతయ్యారు. మృతులు విజయవాడ, ఇబ్రహీం పట్నం, సూర్యారావు పేటకు చెందిన వారుగా గుర్తించారు. కొద్దిసేపటికి విద్యార్థుల మృతదేహాలు సముద్రపు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. ఇదే ప్రాంతంలో మరో ప్రమాదంలో వేటపాలెం మండలం వడ్డే సంఘానికి చెందిన గౌతమ్ (15) షరాన్ (18) లు గల్లంతయ్యారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# కల్తీ మద్యానికి జగనే మూల విరాట్

## విరుచుకుపడిన యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్సన్ బాబు



యర్రగొండపాలెం, (చైతన్యరథం): కమీషన్ల కక్కుర్తితో గత 5 ఏళ్లు జే బ్రాండ్ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీసి ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేసిన జగన్ అండ్ కో తగుదునమ్మా అని మద్యం గురించి మాట్లాడడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. సోమవారం నాడు విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో వైసీపీపై విరుచుకుపడ్డారు. కల్తీ మద్యం సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్లు కూడా మద్యం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల సమయంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన దాసరి పల్లి జయచంద్రా రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టారన్నారు. జయచంద్రా రెడ్డిపై పోలీసు కేసు నమోదు చేయడం కూడా జరిగిందన్నారు. ఇది ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. వాస్తవాలను వక్రీకరించి మద్యం కుంభకోణంలో జగన్ తమ కొండంత దోపిడీని కప్పిపెట్టు కొనే కుట్ర నాటకం ఆడుతున్నారన్నారు. కల్తీ మద్యంలోని వాస్తవాలను బయటకు తీసేందుకు నలుగురు ఐపీఎస్‌లతో కూడిన సిట్ ఏర్పాటు చేయడం జరిగింది.దన్నారు. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో జరిగే కల్తీ మద్యానికి చెక్ పెడతామన్నారు. కానీ నాడు మద్యపాన నిషేధం చేస్తానని గద్దె నెక్కిన జగన్ రెడ్డి గత ఐదేళ్లు నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయం వ్యాధులతో 30వేల మంది పేదలు మరణించారు.అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయన్నారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టమైనా చేయలేదని గుర్తు చేశారు. విచారణ జరపకుండా కేసును తప్పుదారి పట్టించారన్నారు. నకిలీ మద్యం కేసు పేరుతో రాష్ట్రంలో అలజడి, అశాంతి సృష్టించాలని, దానిపై శవరాజకీయాలు చేయాలని జగన్ అండ్ కో చూస్తు న్నారని విమర్శించారు. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించాయన్నారు. అయినా జగన్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కావడవల్లే దరాప్తు జరగలేదన్నారు. జగన్ పాలనలో నకిలీ మద్యానికి అధికారిక ముద్రవేసి ఏరులా పారించారన్నారు. సొంత బ్రాండ్లు తెచ్చి వాటినే ప్రమోట్ చేశారన్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఏపీలో లేకుండా చేశారన్నారు. బలవంతంగా డిస్టిలరీలు స్వాధీనం చేసుకొని అక్రమ, నేర సామ్రాజ్యం సృష్టించారన్నారు. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారీ నేర్చుకుని, దానిని ఏపీలో అమలు చేయాలని వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఆఫ్రికా దేశాల్లో కల్తీ వ్యాపారాల అనుభవంతో జగన్ పాలనలో విషపూరిత మద్యంతో రూ.3500కోట్లు అవినీతికి పాల్పడ్డారన్నారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలోని కామెరూన్ లో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం జరిగిందని అక్కడ స్వయంగా అక్కడ మంత్రి ఆ కంపెనీని సీజ్ చేసిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి జగన్ రెడ్డి బినామీలు కాదనగలరా అని నిలదీశారు. టాంజానియా, ఐవరీకోస్ట్, ఘనా, జాంబియా, మొజాంబిక్ దేశాల్లో మీ సన్నిహితులు మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? కల్తీ మద్యం లో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని వైసీపీ పార్టీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునిల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు మేలు

## పలమనేరు శాసనసభ్యుడు ఎన్అమరనాథ్ రెడ్డి వెల్లడి

పలమనేరు, (చైతన్యరథం): పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యుడు ఎన్అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి పై తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆయన వివరించారు. అనంతరం అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. ఏ ఏ ఉత్పత్తులపై ఎంత మేర జీఎస్టీ తగ్గుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వ్యాపారస్తులకు ఆయన సూచించారు. తదనంతరం కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా పీర్, బిఆర్సి కుమార్, మదన్, కిరణ్, శ్రీధర్, అమరనాథ రెడ్డి, రూపేష్, సుధాకర్, జనసేన నాయకులు హరీష్, అరుణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు..

# జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాలకూ మేలు

## మున్సిపల్, కార్మిక శాఖ ధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, (చైతన్యరథం): ఎన్నికల ముందు జీఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వకపోయినా పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో జీఎస్టీ తగ్గించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ కళాశాల నుంచి నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాద్ మాట్లాడుతూ పధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి మొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబేనని స్పష్టం చేశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 8వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు. అయినా వెనక్కి తగ్గకుండా ప్రజలకు మేలు చేయాలనుకున్నారన్నారు. వైద్య రంగంలో జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేశారన్నారు. వ్యవసాయ రంగం, కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ధరలు భారీగా తగ్గాయన్నారు.

# సీఎం చంద్రబాబు జోలికొస్తే తైతక్కల రోజా తాట తీస్తాం

## టీడీపీ నెల్లూరు మహిళా విభాగం నేతల హెచ్చరిక




నెల్లూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కల్తీ మద్యం వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారంటూ, అసలు కల్తీ మద్యం వ్యవహారం తెరపైకి వచ్చింది గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే కాదా అంటూ నెల్లూరు నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి ధ్వజమెత్తారు. నెల్లూరు టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాట మీద నిలకడ లేకపోవడం వల్లే రోజాను 'తైతక్కల రోజా' అని పిలవాల్సి వస్తోందంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొలకలచెరువులో ఇటీవల వెలుగుచూసిన కల్తీ మద్యం వ్యవహారానికి గత వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. "పీనుగ పోయినా... ఆ పీనుగ చేసిన పాపం ఇంకా అక్కడ అక్కడ కన్పిస్తూనే ఉంది తైతక్కల రోజా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజల రక్తాన్ని స్ట్రా వేసి మరీ పీల్చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీ పాపాల్ని తుడిచే ప్రయత్నంలోనే మొలకల చెరువులో కల్తీ సారా వ్యవహారం వెలుగులోకి వచ్చిందనే విషయం తెలుసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని మండి పడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ కల్తీ సారా పాపం పురుడు పోసుకుందన్నారు. దాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయట పెట్టిందన్నారు. మొలకల చెరువు కల్తీ సారా అంశాన్ని బయట పెట్టింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలోని ఎక్సైజ్ అధికారులు, ప్రక్షాళన చేస్తుంటే... ఆ పాపాన్ని ప్రభుత్వంపై నెడతున్నారంటూ ధ్వజమెత్తారు. గొడ్డలి పోటు నుంచి గులక రాయి వరకు మీ డ్రామాలు చూశామన్నారు.. తప్పు మీరు చేయడం.. నెపాన్ని మా మీద నెట్టడం మీకు అలవాటేగా అని తెలిపారు.. వైసీపీ ప్రభుత్వంలో నువ్వు ఎన్ని చేసావో ప్రజలందరికీ తెలుసు అన్నారు.. టీడీపీ జోలికి వస్తే తాట తీస్తామని హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం మాట చెబితే చాలు నీ నాలుక మీద వాత పెడతామని హెచ్చరించారు. మీ వైసీపీ ప్రభుత్వంపై రాజశేఖర్ రెడ్డి ఆత్మఘోషిస్తుందని విమర్శించారు. సిగ్గు లేకుండా ఆరోపణ చేయడం సరికాదన్నారు. మరోసారి ముఖ్యమంత్రిని ఎవరైనా మాట్లాడితే రోజా నాలుక కోస్తామని కప్పిర రేవతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోశ్రీదేవి ,శ్రీలక్ష్మి,మంజుల,తులసి, అనుష, లత, సునీత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు

# సంస్కరణలతో పంచాయతీ కార్యదర్శులకు మేలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): అయిదు గ్రేడ్ల నుంచి నాలుగు గ్రేడ్‌లుగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ తెలిపారు. ఈ విధానం వల్ల కార్యదర్శులు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ గ్రేడింగ్‌లు అయిదు నుంచి నాలుగుకు కుదించడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ మేరకు పంచాయతీలను 4 గ్రేడ్లుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుదించారన్నారు. దీనివల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగులెత్తిస్తున్నారన్నారు. పం చాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ వల్ల కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని, సకాలంలో పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త టీచర్లు

## ఇదీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఘనత: ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే దగ్గుపాటి పొట్టి శ్రీరాములు స్కూలు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలకు వెళ్ళారు. కొత్త ఉపాధ్యాయులను పలకరించారు. అభినందనలు అందించారు. నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సూచన అర్బన్ నియోజకవర్గానికి 57 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై చేశారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు నెలల్లోనే ప్రక్రియ పూర్తి చేశారున్నారు. 2018లోనే రాష్ట్రంలో చివరి డీఎస్సీగా మిగిలిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక్క మెగా డీఎస్సీ కూడా విడుదల చేయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త ఉపాధ్యాయులను తీసుకొచ్చామన్నారు. పాఠశాలల్లో ఇక నుంచి ఉపాధ్యాయుల కొరత ఉండదున్నారు. రానున్న రోజుల్లో మరికొన్ని డీఎస్సీ నోటిఫికేషన్లు చూస్తారన్నారు. మాట చెబితే దానిమీద నిలబడే ప్రభుత్వం తమదని పేర్కొన్నారు.




## ప్రజాదర్బార్‌లో సమస్యల సత్వర పరిష్కారం

కదిరి, (చైతన్యరథం): కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజా దర్బార్ అంకితభావంతో నిర్వహిస్తున్నారని ప్రజల్లో పేరు సంపాదించుకుంటున్నారు. యోజకవర్గ ప్రజలందరిని కలవటం నేనున్నానని వారికి బాసటగా నిలవటం అలవాటు చేసుకున్నారు. వారి వినతిపత్రాలను స్వీకరించడం సంబంధిత డిపార్ట్మెంట్లకు పంపడమేగాక వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తున్నారు.

## పీఏసీఎస్ పాలకులు రైతులను ఆదుకోవాలి

పుట్టపర్తి, (చైతన్యరథం): కొత్తచెరువు మండలం తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు రైతులకు అండగా నిలిచి వారి సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికీ రూ.15వేలు ఆదా

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి రూరల్ మండలం బత్తలపల్లిలో జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాలపై కరపత్రాల ద్వారా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అవగాహన కల్పించారు.




# అట్టహాసంగా సూపర్ జీఎస్టీ ర్యాలీ

## పాల్గొన్న రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జీఎస్టీ అధికారులు



కడప, (చైతన్యరథం): కడపలో నగరంలో సోమవారం "సూపర్ జీఎస్టీ సూపర్ పొదుపు" ర్యాలీ అట్టహాసంగా జరిగింది. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా జరిగిన కార్యక్రమానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, విప్, కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జీఎస్టీ అధికారులు సారథ్యం వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి పాత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రచార ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీ రెడ్డి ప్రజలకు జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు, సూపర్ పొదుపు లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి సుంకర శ్రీనివాస, నగర కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, సుమతి జాయింట్ కమీషనర్( స్టేట్ టాక్స్), నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, టీడీపీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనుకొండ, (చైతన్యరథం): పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పెనుకొండ మండలం గుట్టురు గ్రామానికి జిల్లా రఫిక్ అహ్మద్ కు 2,71,864, వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి ఆంజనేయులుకు 41,240లు పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన క్రిష్టప్పకు 1,76,919 రూపాయల చెక్కులను బాధితులకు మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి కొల్లు రవీంద్రతో పరిటాల శ్రీరామ్ భేటీ

## విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో పలు అంశాలపై చర్చ

ధర్మవరం, (చైతన్యరథం): ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మంత్రితో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇరువురు నేతలు పలు అంశాల గురించి చర్చించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత మంత్రి కుటుంబసభ్యులు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.



# బిహార్ ఎన్నికల వేళ లాలూకు షాక్

### వెంటాడుతున్న ఐఆర్‌సీటీసీ హోటళ్ల కాంట్రాక్టు కేసు



బిహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్ పై సోమవారం ఢిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. లాలూ, ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పూ చేయలేదని లాలూ. తేజస్వి కోర్టుకు వెల్లడించారు. అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీ దేవీ పేర్కొన్నారు.

2004-2008లో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో బిఆర్ సీటీసీ హోటళ్ల నిర్వహణ. కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ యాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సీబీఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం. ఉందని కోర్టుకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు. ఇదిలావుండగా వచ్చే నెల బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే. లాలూ పార్టీ ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఢ్ బంధన్ పార్టీలు అధికారం కోసం హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ సమయంలో అవినీతి కేసులో కోర్టు ఆదేశాలు లాలూ కుటుంబానికి షాక్ అనే చెప్పొచ్చు. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బీహార్లో అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# సుప్రీం కోర్టులో రాహుల్‌కు చుక్కెదురు

### 'ఓట్ చోర్, గద్దీ చోడ్' కేసు విచారణకు నిరాకరణ



'ఓట్ చోర్, గద్దీ చోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపా, ఎన్నికల సంఘంపై 'ఓటు చోరీ' వ్యాఖ్యలు చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. దొంగిలించిన ఓట్లతో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందన్నారు. బిహార్లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు.

# బెంగాల్‌ను ముంచిన బూటాన్

### పరిహారం చేయాలని దీదీ డిమాండ్



ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించిన నేపథ్యంలో జల్పాయిగుడి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూటాన్ నుంచి వెల్లువెత్తిన జలప్రవాహం. కారణంగానే వరదలు సంభవించాయని ఆరోపించారు. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది. ఆ దేశం పరిహారం చెల్లించాలి" అని సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోందన్నారు. కేంద్రం తరపున ఎటువంటి ఆర్థిక సాయం లేదని ఆరోపించారు. భారత్, భూటాన్ ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్‌ను భాగం చేయాలని తమ ప్రభుత్వం చాలా కాలంగా డిమాండ్ చేస్తోందన్నారు. తమ ఒత్తిడితో ఈ నెల 16న కేంద్రం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని వెల్లడించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, అల్పాయిగుడీ తదితర ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 32 మంది మృతి చెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. నేపాల్, భూటాన్లోనూ ఎడతెరిపిలేని వర్షాలతో నష్టం వాటిల్లింది. ఈ వరదలు, వాటి వల్ల జరిగిన విధ్వంసానికి మానవ తప్పిదమే కారణమని దీదీ ఇటీవల ఆరోపించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించడం ఇది రెండోసారి.

# ఆబాధ ఆమెకు అర్థం కాదు

### వైద్యవిద్యార్థిని అత్యాచారంపై దీదీ వ్యాఖ్యల దుమారం

### ఆగ్రహంతో రగులుతున్న మహిళా సంఘాలు



పశ్చిమ బెంగాల్‌లో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతుందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

"ఆమె మాట్లాడుతున్నది. ఏదో మాట్లాడనివ్వండి. ఆ బాధ ఆమెకు అర్థం కాదు. ఆ విద్యార్థినికి మేం కౌన్సెలింగ్ ఇస్తాం. మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా.. రాత్రి బయటకు వెళ్లొద్దంటూ మమత చేసిన వ్యాఖ్యలు సరికాదు" అని ఒడిశా మహిళా కమిషన్ చైర్పర్సన్ శోన్నా మోహంతీ. విమర్శించారు. "దీదీగా పేరుపొందిన ఒక మహిళా నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం షాక్‌కు గురిచేసింది. బెంగాల్‌లోని మహిళలకు ఇది అవమానం" అని ఒడిశా డిప్యూటీ సీఎం ప్రవతి ఫరీదా తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకుండా లింగ ఆధారిత అసమానత్వాన్ని తీసుకువస్తూ బాలికల హక్కులు ప్రశ్నించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆ విద్యార్థినిపై ఎలాంటి కనికరం లేకపోతే.. ఆ విషయాన్ని ఒడిశా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేయండని అసహనం వ్యక్తంచేశారు.

"బాధితురాలు ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుతోంది. అర్ధరాత్రి 12.30కి అమ్మాయి బయటకు ఎలా వచ్చింది? నాకు తెలిసినంతవరకు ఈ ఘటన అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన ఇటువంటి వాటిని తమ ప్రభుత్వం సహించదు. దోషులను కఠినంగా శిక్షిస్తాం" అని మమత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమె బయటకు వెళ్లింది రాత్రి ఎనిమిది గంటలకు అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాకు చెందిన యువతి(23) పశ్చిమబెంగాల్ దుర్గాపూర్‌లోని ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె ఫ్రెండ్‌తో కలిసి బయటకు వెళ్లగా, పలువురు దుండగులు వారిని వెంబడించారు. ఫ్రెండ్‌ను 'తరిమేసి విద్యార్థినిని సమీప అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని. పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాజాగా నాలుగో నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

# కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై నిషేధం

### కాంగ్రెస్ నేత లేఖను సీఎం సిద్ధూ ఆదేశం

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యకలాపాలను నిషేధించాలంటూ ఓ మంత్రి రాసిన లేఖ కర్ణాటకలో కలకలం రేపింది. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ... ఈ నెల 4వ తేదీన ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంక ఖర్గే లేఖ రాశారు. లేఖను పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించినట్లు తెలియవచ్చింది. లేఖ ఉదంతం ఆదివారం వెలుగులోకి రావడంతో రాష్ట్రంలో రాజకీయ దుమారం లేచింది. ప్రభుత్వ మైదానాలు, ఉద్యానవనాలు, పాఠశాలల ఆవరణలు, క్రీడా మందిరాలు తదితరాల్లో ఆర్ఎస్ఎస్ శాఖలు బైఠక్, సాంఘిక్ పేరిట కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతించకూడదని, వాటిని నిషేధించాలని లేఖలో ప్రియాంక్ ఖర్గే కోరారు. ప్రజల ఆలోచనల్లో విషబీజాలను నాటే శక్తులను నియంత్రించకపోతే లౌకికవాదంతో పాటు రాజ్యాంగానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. 'ప్రభుత్వ ఆర్థికసాయంతో నడిచే పాఠశాలలు, కళాశాలల మైదానాలు, ప్రభుత్వ స్థలాల్లో తమ కార్యక్రమాలు నిర్వహిస్తూ... లౌకికవాదం, భారతీయ ఏకతకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తున్నారు. రాజ్యాంగ ఆశయాలకు వ్యతిరేకంగా విషభావాలను నింపుతున్నారు' అని ఆయన ఆరోపించారు. పోలీసుల అనుమతి లేకుండా పెద్ద కర్రలు చేతబట్టి సాములు చేస్తూ, ప్రదర్శనలిస్తూ బాలలు, యువతీయువకుల మనసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆర్థికసాయంతో నడిచే విద్యాసంస్థలు, ఉద్యానవనాలు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోని. దేవస్థానాల ఆవరణల్లో... ఆర్ఎస్ఎస్ నిర్వహించే బైఠక్, సాంఘిక్ తదితర కార్యక్రమాలపై నిషేధం విధించాలని ఆయన లేఖలో విన్నవించారు. ప్రియాంక ఖర్గే లేఖకు పలువురు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నేతలు మద్దతు పలికారు.

**ధైర్యం ఉంటే సంస్థను నిషేధించండి : ప్రతిపక్ష నేత సవాల్**

ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నాయా? అని భాజపా నేతలు సవాల్ విసిరారు. అంత ధైర్యముంటే నిషేధించాలని ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ అన్నారు. ఇందిరాగాంధీ వల్లే కాలేదు, ఇక మీ వల్ల ఏమవుతుంది? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర నిలదీశారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించడం ఎవరితరమూ కాదని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు.

# కోల్డ్రిఫ్ దగ్గుమందు కంపెనీ మూసివేత

### ఉత్తర్వులు జారీ చేసిన తమిళనాడు ప్రభుత్వం



కోల్డ్రిఫ్ దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్లో 30 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కోల్డ్రిఫ్ దగ్గు మందు తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా అనుమతులు రద్దు చేసినట్లు సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అలాగే కంపెనీ మూసివేతకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొంది. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా, సిరప్లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. సరైన తయారీ పద్ధతులు అవలంభించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే కంపెనీ యజమాని జి రంగనాథను అరెస్టు చేసింది. అలాగే సోమవారం ఉదయం ఫార్మా సంస్థకు చెందిన పలు ప్రాంగణాల్లో ఈడీ తనిఖీలు నిర్వహించింది. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి.

# బందీలను విడుదల చేసిన హమాస్

- ట్రంప్‌పై ప్రశంసల జల్లు
- ఇజ్రాయెల్ చట్టసభలో స్టాండింగ్ ఓవేషన్
- తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం అందించనున్నట్లు ప్రకటన





దాదాపు రెండేళ్లుగా హమాస్ బందీలుగా ఉన్న ఇరవై మంది ఇజ్రాయెల్ పౌరులకు సోమవారం విముక్తి లభించింది. రెండేళ్ల హమాస్ చెరలో ఉన్న పౌరులు తమస్వదేశానికి చేరుకుంటున్నారు. తొలుత ఏడుగురు బందీలను హమాస్ విడుదల చేసింది. తర్వాత మరో 13 మందిని కూడా అప్పగించింది. వారిని తీసుకుని రెడ్‌క్రాస్ సంస్థ ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయనుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణకు అప్పగించాయి. తొలి దశ ఒప్పందంలో భాగంగా ఇరు వర్గాలు బందీల విడుదలకు అంగీక రించాయి. ఈ ఒప్పందం ప్రకారం తమ వద్ద ఉన్న 48 మంది ఇజ్రాయెల్ వాసులను హమాస్ విడిచి పెట్టడానికి అంగీకరించింది. ఆ 48మందిలో 20 మంది మాత్రమే సజీవంగా ఉన్నారు.వారిని ఇప్పటికే విడుదల చేసింది. అలాగే 28 మంది పౌరుల మృత దేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇజ్రా యెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందు కు అంగీకరించింది. రెండు వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయనుంది. 2003 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి తెగ బడింది. 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను చంపేసింది. 251 మందిని అపహరించింది. వారిలో కొందరిని గతంలోనే విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరి కొందరు ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారిని తాజాగా హమాస్ విడుదల చేసింది.

### ట్రంప్‌నకు స్టాండింగ్ ఓవేషన్

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బెంజమిన్ నెతన్యాహు సర్కారు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసేట్ ఆయనకు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చింది. ప్రపంచానికి ట్రంప్‌లాంటి వారు మరింత మంది కావాలని ఆకాంక్షించింది. వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తామని తెలిపింది. ట్రంప్ సోమవారం ఇజ్రా యెల్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభ కు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ... రెండున్నర నిమిషా లు పాటు లేచి నిలబడి చప్పట్లతో కృతజ్ఞతలు తెలియ జేశారు.

### శాంతి బహుమతికి ట్రంప్ పేరు..

అనంతరం స్పీకర్ అమీర్‌ఒహనా మాట్లాడుతూ.. బందీల విడుదలకు కృషి చేసిన ట్రంపును యూదు ప్రజలు వేల సంవత్సరాలపాటు గుర్తుంచుకుంటా రని కొనియాడారు. శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడంలేదని అన్నారు.దృఢ సంకల్పం, ధైర్యం ఉన్న ట్రంప్ లాంటి నేతలు ప్రపం చానికి మరింతమంది కావాలని అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహు మతి ట్రంప్ కంటే అర్హులు ఇంకెవరూ లేరని తెలిపారు. వచ్చే ఏడాది నోబెల్ పుర స్కారం కోసం అన్ని దేశాలు ట్రంప్ పేరు ప్రతిపాదించే లా తాము కృషి చేస్తామన్నారు.

### ప్రపంచాన్ని కదిలించిన వ్యక్తి

అనంతరం నెతన్యాహు ప్రసంగిస్తూ ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు.ప్రపంచాన్ని అంతవేగంగా, దృఢ నిశ్చయంతో కదిలించిన ట్రంప్ లాంటి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదన్నారు. యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందంచేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలి పారు. శాంతి స్థాపన కోసం తాము. కృత నిశ్చ యంతో ఉన్నట్లు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ శాంతి బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

### బహుమతిగా బంగారు వరం

అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ కొంతసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడికి నెతన్యాహు అపు రూప కానుక ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన కోసం పాటుపడుతున్న ట్రంప్‌నకు బంగారు పావురాన్ని బహుమతిగా అందచేశారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న బందీలను సోమవారం విడిచిపెట్టింది. ఇందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఇక రెండో దశ కాల్పుల విరమణ చర్చల కోసం ఈజిప్టులో చర్చలు జరగనున్నాయి. అందుకు నెతన్యాహుకు ఆహ్వానం లభించగా.. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా ఆయన హాజరు కావట్లేదు. ఈ చర్చల్లో ట్రంప్ పాల్గొననున్నారు.

### అత్యున్నత పౌర పురస్కారం

గాజా ఒప్పందం కుదిర్చి.. బందీల విడుదలకు కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు అరుదైన గౌరవాన్ని అందించనున్నట్లు ఇజ్రా యెల్ ప్రకటించింది. తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్'ను అమెరికా అధ్యక్షుడికి ప్రదానం చేయనున్నట్లు ఇజ్రా యెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ వెల్లడించారు. రాను న్న నెలల్లో సమయం, వేదిక నిర్ణయించి అందజేయ నున్నట్లు తెలిపారు.



## ఆర్థిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

ఆర్థిక శాస్త్రంలోనూ ముగ్గురికి నోబెల్ బహుమతి వరించింది. జోయెల్ మోకిర్, పీటర్ హొవిట్, ఫిలిప్ అఘియన్ ఈ ఏడాదికి గానూ నోబెల్ సొంతం చేసుకున్నారు. భౌతిక, రసాయన, వైద్య శాస్త్రాల్లో ఇప్పటికే ముగ్గురు చొప్పున నోబెల్ ప్రైజ్ వరించిన సంగతి తెలిసిందే. భారత కాలమానం ప్రకారం.. సోమ వారం మధ్యాహ్నం 3:15గంటలకు ఆర్థికశాస్త్రంలో నోబెల్‌బహుమతులు పొందిన ముగ్గురి వివరాలను నోబెల్ ఫౌండేషన్ సభ్యులువెల్లడించారు.'ఆవిష్కరణల ఆధా రిత ఆర్థికవృద్ధి'ని వెల్లడించినందుకుగానూ జోయెల్‌మోకిర్, ఫిలిప్ అఘియన్, పీటర్ హొవిట్ నోబెల్ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంతో మొద లైన నోబెల్ పురస్కారాల ప్రకటన నేటితో ముగిసింది. కాగా, ప్రపంచ ఆర్థిక శాస్త్ర వేత్తలందరి దృష్టి 'స్వీడిష్ రిక్స్ బ్యాంక్ ప్రైజ్ ఇన్ ఎకనా మిక్ సైన్సెస్ ఇన్ మెమరీ ఆఫ్ ఆల్ఫ్రెడ్ నోబెల్'పైనే ఉంది.ఆరు రంగాల్లో విశిష్టమైన సేవలందించినందుకు గాను నోబెల్ ఫౌండేషన్ ప్రకటించే నోబెల్ బహుమతుల్లో ఆర్థిక శాస్త్రంలో పొందే నోబెల్ బహుమతిని అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తుంటారు.

## నోబెల్ శాంతి బహుమతి సమాచారం లీక్

న్యూఢిల్లీ: ఇటీవల వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి ప్రకటన సమా చారం అంతకుముందే లీక్ అయిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దీని వెనుక గూఢ చర్యం ఉండొచ్చని నోబెల్ ఇన్‌స్టిట్యూట్ అనుమానిస్తోంది. మరియా మచాడో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి విజేతగా ఎంపికయ్యే అవకాశాలు బెట్టిం గ్ ప్లాట్‌ఫాం 'పాలి మార్కెట్‌'లో రాత్రికి రాత్రే 3.75 శాతం నుంచి 73 శాతాని కి పెరిగిందని ప్రముఖ వార్తా సంస్థ ఏఎఫ్‌పీ పేర్కొంది. మచాడోను ఈ ఏడాది విన్నర్‌గా నోబెల్ కమిటీ ఓస్లోలో అధికారికంగా ప్రకటించడానికి కొద్ది గంటల ముందే ఈ పరిణామం చోటుచేసుకుంది. నిపుణులు, మీడియా సంస్థల అంచ నాల్లోనూ మరియా మచాడో పేరు ప్రముఖంగా వినిపించకపోవడం అత్యంత రహస్య సమాచారం లీకైందనే అనుమానాలను బలం చేకూరుస్తోంది. నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, నోబెల్ కమిటీ కార్యదర్శి క్రిస్టియన్ బెర్గ్ హార్ప్ వికెన్ నార్వేకు చెందిన టీవీ 2 టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇది గూఢ చర్యం అయ్యే అవకాశం ఉంది' అని వ్యాఖ్యానించినట్లు వార్తా సంస్థ పేర్కొంది. ఈ వ్యవహారంపై నోబెల్ ఇన్‌స్టిట్యూట్ పరిశీలిస్తుందని, అవసరమైన చోట భద్రతను కట్టుదిట్టం చేస్తామని చెప్పారు.

# ఇప్పటివరకూ 8 యుద్ధాలను ఆపాను



యుద్ధాలను ముగించడంలో తాను నేర్పరి అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. శాంతి నెలకొనేలా చేసి నందుకు నోబెల్ బహుమతిని తానెప్పుడూ కోరలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తన దృష్టి అఫ్గాన్-పాక్ ఘర్షణల వైపు మళ్లిందని కూడా చెప్పారు. ఈజిప్ట్‌లో జరగనున్న శాంతి సదస్సు కోసం బయలుదేరిన డొనాల్డ్ ట్రంప్ తన అధికారిక విమానం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మీడియాతో మాట్లాడారు. సుంకాల బెదిరింపు లతోనే భారత్, పాక్ యుద్ధాన్ని అడ్డుకున్నా నని మరోసారి చెప్పారు. తన దౌత్య ప్రయత్నాల లక్ష్యం ప్రజల ప్రాణాలు కాపాడట మేనని అన్నారు. అవార్డుల కోసం ఇదంతా చేయట్లేదని స్పష్టం చేశారు. గాజాలో యుద్ధం కూడా ముగిసిందని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. 'నేను పరిష్కరించిన 8వ యుద్ధం

### ❑ డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

ఇది. ఇక పాక్, అఫ్ఘానిస్థాన్ కూడా ఘర్షణలకు దిగినట్లు నాకు తెలిసింది. అయితే, అమెరి కాకు వెళ్లే వరకూ కాస్త వేచి చూడాలి. యుద్ధాలను ము గించడంలో నేను నేర్పరిని' అని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం హమాస్-ఇజ్రాయెల్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని సుస్థిర పరిచి, ఇజ్రాయెల్ బందీల విడుదల కోసం ట్రంప్ ఈజిప్టుకు ప్రయాణం కట్టా రు. అనుకున్నదానికంటే ముందుగానే ఇజ్రాయిలీలను హమాస్ విడిచిపెడుతుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపా రు. మంగళవారానికి కల్లా వారు స్వదేశానికి తిరిగొస్తారన్న ఆశాభావా న్ని వ్యక్తం చేశారు.

ఈ టూర్‌లో భాగంగా ట్రంప్ తొలుత జెరుసలేమ్‌ను సందర్శి స్తారు. అనంతరం, ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగి స్తారు. 2008లో చివరిసారిగా అప్పటి అధ్యక్షుడు జార్జ్ బుష్ ఇజ్రాయెల్ పార్లమెంటు లో ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెం టు ప్రసంగం అనంతరం ట్రంప్ ఈజిప్టుకు వెళ తారు. ఆ దేశ అధ్యక్షుడితో కలిసి సంయుక్తం గా శాంతి సదస్సుకు సారథ్యం వహిస్తారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు పాల్గొం టున్నారు. కాల్పుల విరమణ ఒప్పందం, గాజా పునర్ నిర్మాణం, పరిస్థితులు సాధారణ స్థితికి తిరిగొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఈ సదస్సులో చర్చిస్తారు.

### చాలా బాగా చేశారు..

రెండేళ్లుగా ఉద్రిక్తతలు రేపుతున్న గాజా యుద్ధం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. రెండేళ్లుగా తమ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను హమాస్ తాజాగా విడుదల చేసింది. ఈ సందర్భంగా ట్రంప్ ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించారు. కాల్పులు విరమణకు అంగీకరించిన ఇజ్రాయె ల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహును అభినం దించారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. గాజా శాంతి ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు అయిన జేర్డ్ కుష్నర్‌ను అభినందించారు.

### ప్లకార్డు ప్రదర్శించిన ఎంపీ

ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్ లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో నిరసనలు వ్యక్తం చేసిన వారిని పార్లమెంట్ నుంచి బయటకు పంపించి వేశారు. ఆ సమయంలో ట్రంప్ జరుగుతున్న ఘటనలను చూస్తూ ఉండిపోయారు. ఆ తర్వాత ఆ ఘటనపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. దీనికి స్పందిం చిన ట్రంప్.. 'చాలా సమర్థవంతంగా పని చేశారు' అని చమత్క రించారు. దాంతో అక్కడున్న అందరూ చిరు నవ్వులు చిందించారు.

## వెస్టిండీస్‌తో రెండో టెస్ట్..

# భారత్ విజయం నేటికి వాయిదా



- లక్ష్యం 121.. ప్రస్తుతం 63/1
- క్రీజులో రాహుల్, సాయి సుదర్శన్
- కాంప్ బెల్, షై హోప్ సెంచరీలు
- రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ 390 ఆలవుట్

న్యూఢిల్లీ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతోన్న రెండో టెస్టులో భారత్ విజయం ఐదో రోజుకు వాయిదా పడింది. 121 పరుగుల లక్ష్య ఛేదనలో నాలుగో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ కోల్పోయి 63 పరుగులు చేసింది. ఇక విజయానికి 58 పరుగుల దూరంలో ఉంది. తొలి ఇన్నింగ్స్ లో 175 పరుగులు చేసిన యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం క్రీజులో కేఎల్ రాహుల్(25), సాయి సుదర్శన్ (30)ఉన్నారు.

ఫాలో ఆన్‌లో ఓవర్‌నైట్ స్కోరు 173/2తో నాలుగో రోజును ప్రారంభించిన విండీస్ 390 పరుగులకు ఆలౌటైంది. కాంప్ బెల్ (115.. ఓవర్నైట్ 87), షై హోప్ (103... ఓవర్నైట్ 66) సెంచరీలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50), రోస్టన్ చేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 3, సిరాజ్ 2, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు.

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేయగా.. విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. కాంప్ బెల్, హోప్ సెంచరీలు చేసి విండీస్ ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి గట్టెక్కించారు. తొలి సెషన్లో కాంప్‌బెల్‌ని అవుట్ చేసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు. ఈ క్రమంలో లంచ్ బ్రేక్ సమయానికి వెస్టిండీస్ 252/3తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. రెండో సెషన్లో భారత బౌలర్లు పుంజుకోవడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హోప్‌ను సిరాజ్ బౌల్డ్ చేశాడు. తర్వాత కుల్‌దీప్ స్వల్ప వ్యవధిలో టెవిన్ ఇమ్లాచ్ (12), రోస్టన్ ఛేజ్, ఖేరీ పియర్ (12)లను ఔట్ చేసి విండీస్‌ను దెబ్బకొట్టాడు.

బుమ్రా కూడా జోరందుకుని జోమెల్ వారికన్ (3), అండర్సన్ ఫిలిప్ (2)ని వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో జస్టిన్ గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులో పాతుకుపోయారు. భారత బౌలర్లు వికెట్ కోసం ఎంత ప్రయత్నించినా నిలకడగా ఆడారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 361/9తో నిలిచింది. చివరి సెషన్లో మరో 29 పరుగులు చేసి వెస్టిండీస్ ఆఖరి వికెట్ కోల్పోయింది. బుమ్రా బౌలింగ్లో సీల్స్ పదో వికెట్గా వెనుదిరిగాడు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం.

### గిల్ చెత్త రికార్డు

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. 13 ఏళ్ల తర్వాత ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించి బ్యాటింగ్‌కు దిగిన తొలి కెప్టెన్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 270 పరుగుల ఆధిక్యం లభించింది. వెంటనే వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించిన శుభ్‌మన్ గిల్ ఆ జట్టు నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ బ్యాటర్లను ఔట్ చేసేందుకు తీవ్రంగా కష్టపడ్డారు. తొలి ఇన్నింగ్స్ లో ఔట్ చేసినంత ఈజీగా రెండో ఇన్నింగ్స్ లో విండీస్ బ్యాటర్లను భారత్ బౌలర్లు పెవిలియన్ పంపలేక పోయారు. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో ఈ పరిస్థితి ఎదురైంది. 390 పరుగులకు వెస్టిండీస్ ఆలౌట్ అయింది. దీంతో భారత్ ముందు 121 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని విండీస్ నిర్ధేశించింది. అయితే 270 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్.. రెండో ఇన్నింగ్స్ ఆడుతామని భావించలేదు. ఇన్నింగ్స్ తేడాతో గెలవాలని గిల్ అనుకున్నాడు. కానీ తిరిగి రెండో సారి బ్యాటింగ్ దిగాల్సిన పరిస్థితిని విండీస్ బ్యాటర్లు భారత్ కు కల్పించారు.

ఇలాంటి పరిస్థితి చివరిసారిగా 13 ఏళ్ల క్రితం 2012లో ఏర్పడింది. అప్పుడు ఎంఎస్ ధోని కెప్టెన్సీలో ఇంగ్లాండ్ తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టీమిండియా ఫాలో ఆన్ ఆడించి నాలుగో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేసింది.



## కుల్‌దీప్ అరుదైన ఘనత

వెస్టిండీస్ జట్టుతో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శనతో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల హాల్ సాధించిన కుల్‌దీప్ 64 ఏళ్ల రికార్డును సమం చేశాడు. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కుల్‌దీప్ యాదవ్ మాయాజాలం ముందు వెస్టిండీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కుల్‌దీప్ యాదవ్ 26.5 ఓవర్లలో 82 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. 5 వికెట్లు తీయడం అతడి టెస్ట్ 5వ సారి కావడం విశేషం. ఈ ప్రదర్శనతో కుల్‌దీప్ టెస్ట్ క్రికెట్‌లో అత్యధికంగా ఐదు వికెట్ల హాల్ సాధించిన ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా 64 ఏళ్ల రికార్డును సమం చేశాడు. అంతకుముందు ఈ రికార్డు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ జానీ వార్డ్‌లే పేరిట ఉంది. అతను 28 టెస్ట్ మ్యాచ్‌లలో ఐదు సార్లు ఐదు వికెట్లు తీశాడు. కానీ కుల్‌దీప్ యాదవ్ కేవలం మాత్రం 15 టెస్ట్ మ్యాచ్‌లలోనే ఈ మైలురాయిని చేరుకోవడం గమనార్హం.
జానీ వార్డ్‌లే 1964లో ఈ రికార్డును నెలకొల్పగా.. తాజాగా కుల్‌దీప్ యాదవ్ దానిని సమం చేశాడు. తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకుంటూ కుల్దీప్ ఈ రికార్డును త్వరలోనే బద్దలు కొడతాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ప్రపంచ రికార్డుతో పాటు కుల్దీప్ మరో ఘనత కూడా సాధించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్‌గా టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. ఇప్పటివరకు నంబర్-1 స్థానంలో వరుణ్ చక్రవర్తి ఉన్నాడు.

## భారత్ సెమీస్ చేరాలంటే...



గత వారం ముందువరకూ రెండు విజయాలతో మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత్ దూసుకుపోయింది. ఆ ఊపులో ఎలాంటి జట్టునైనా ఓడిస్తుందని అభిమానులు భావించారు. తీరా, దక్షిణాఫ్రికా జట్టుతోపాటు ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచుల్లో భారత్ పరాజయం చవిచూసింది. ఇప్పుడు సెమీస్ అవకాశాలనే ప్రమాదంలో పడేసుకుంది. ఇంకా మూడు మ్యాచులు మాత్రమే మిగిలిఉన్న నేపథ్యంలో మన 'సెమీస్' అవకాశాలు ఎలా ఉన్నాయనే అంశాన్ని విశ్లేషిస్తే..

మహిళల వన్డే ప్రపంచకప్‌లో మొత్తం ఎనిమిది టీములు బరిలోకి దిగాయి. ఒక్కో టీమ్ లీగ్ స్టేజ్లో ఏడు మ్యాచులు ఆడాలి. భారత్ ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు ఆడేసింది. ఇందులో రెండు విజయాలు, రెండు ఓటములతో నాలుగు పాయింట్లు సాధించింది. ప్రస్తుతం పట్టికలో మూడో స్థానంలో ఉంది. టాప్-4లో ఉన్న నాలుగు టీమ్‌లు సెమీస్‌కు చేరుకుంటాయి. మిగిలిన మూడు మ్యాచుల్లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో భారత్ తలపడాల్సి ఉంది. ఇక్కడ ఏ టీమ్ కూడా తేలిక కాదు. సెమీస్‌లో స్థానం కోసం ప్రతి జట్టూ విజృంభిస్తుంది. అయితే, మిగతా రెండు టీముతో పోలిస్తే ఇంగ్లాండ్‌తోనే భారత్‌కు గట్టి సవాల్ ఎదురవుతుంది. ఇంగ్లాండ్ ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచి జోరుమీదుంది. వచ్చే ఆదివారం భారత్, ఇంగ్లాండ్ మ్యాచ్ జరగనుంది. వారం రోజుల సమయం ఉండటం భారత్‌కు కలిసివస్తుందా అనేది చూడాలి. గత పొరపాట్లను సరిదిద్దుకొని బరిలోకి దిగాల్సిన అవసరం ఉంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఓడితే మాత్రం 'సెమీస్' అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారడం ఖాయం.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (7 పాయింట్లు), ఇంగ్లాండ్ (6), భారత్ (4), దక్షిణాఫ్రికా (4) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్ (2), బంగ్లాదేశ్ (2), శ్రీలంక (1), పాకిస్థాన్ (0) తర్వాత నిలిచాయి.

మిగిలిన మూడు మ్యాచుల్లోనూ భారత్ గెలిస్తే.. టాప్ -4లోనే ఉండి సెమీస్‌కు అలవోకగా వెళ్లిపోవచ్చు. అదే సమయంలో నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకుంటే ఇబ్బంది ఉండదు. ఒకవేళ కాలం కలిసిరాక ఇంగ్లాండ్‌తో ఓటమిని చవిచూసినా.. భారత్‌కు అవకాశాలు ఉంటాయి. అయితే, అప్పుడు న్యూజిలాండ్‌తో మ్యాచ్‌ను ప్రీక్వార్టర్ ఫైనల్‌గా, బంగ్లాదేశ్‌తో పోరును క్వార్టర్ ఫైనల్‌గా భావించి ఆడాలి. ఏ ఒక్కటి ఓడినా 'సెమీస్' ఛాన్స్‌తో పాటు 'కప్' కల కూడా చేజారినట్లే

కనీసం 10 పాయింట్లు సాధించిన జట్టు సెమీస్‌కు చేరుకున్నట్లే. ఆ తర్వాత నిలిచే జట్లకు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. ఇప్పటివరకు పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మిగిలిన నాలుగుకు నాలుగు గెలవడం అసాధ్యం. దీంతో ఆ జట్టు ఈ రేసుకు దాదాపు దూరమైనట్లే.

## నీరజ్ మరో పతకం సాధిస్తాడు..



భారత ఒలింపిక్స్ చరిత్రలో జావెలిన్ త్రోలో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడు. 2020, 2024 ఒలింపిక్స్‌లో స్వర్ణ, రజత పతకాలను సొంతం చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత అతడి ప్రదర్శన అనుకున్నంత స్థాయిలో లేదు. ఇటీవల ముగిసిన వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కేవలం 84.03 మీటర్లే విసిరాడు. అదే టోర్నీలో సచిన్ యాదవ్ మాత్రం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. కేవలం 40 సెం.మీల వ్యత్యాసంతో పతకాన్ని కోల్పోయి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ క్రమంలో నీరజ్ మాజీ కోచ్ క్లాస్ బార్టోనిట్జ్ మాత్రం వీరిద్దరిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నీరజ్ నుంచి తప్పకుండా మరో ఒలింపిక్ పతకం ఆశించవచ్చని.. సచిన్ యాదవ్ కూడా ఈ రేసులో ఉంటాడని తెలిపాడు. వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో సచిన్ యాదవ్ పతకం గెలుస్తాడని అనుకున్నా. అతడు దాదాపు 86 మీటర్ల దూరం విసిరాడు. చాలా ఎత్తుగా ఉండడం సచిన్‌కు కలిసిరానుంది. టెక్నికల్‌గానూ అతడు మెరుగైన అథ్లెట్. నీరజ్, సచిన్ మానసికంగా బలమైన వ్యక్తులు. సచిన్ తప్పకుండా 90 మీటర్ల టార్గెట్‌ను చేరుకోగలడని భావిస్తున్నా. 95 మీటర్లు కూడా అసాధ్యమేమీ కాదు. 2016లో నీరజ్ 18 ఏళ్ల వయసులో తొలిసారి 86 మీటర్లు విసిరాడు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత 90 మీటర్లకు చేరువగా వచ్చాడు. ఇప్పుడు సచిన్‌కు 24 ఏళ్లు ఉంటాయి. అతడ 95 మీటర్ల దిశగా సాగుతున్నాడు. ఈ మార్గం చాలా కష్టమైందే. జోహెన్నెస్ వెటర్ 97 మీటర్ల దూరాన్ని కూడా ఛేదించాడు. ఈ నంబర్ తప్పకుండా మిగతా అథ్లెట్ల మదిలో కదులుతూనే ఉంటుంది. రాబోయే ఒలింపిక్స్‌లో తప్పకుండా నీరజ్ మూడో పతకాన్ని సాధించగలడని భావిస్తున్నా. గతంలో జాన్ జెలెన్నీ కూడా మూడు పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ కూడా ఇలాగే కొనసాగితే తప్పకుండా ఒలింపిక్స్‌లో అడుగు పెడతాడని బార్టోనిట్జ్ వ్యాఖ్యానించాడు.

# తక్షకుడిగా ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ హీరోగా సూర్యదేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ఓ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ఎదుటకు రానుంది. మొదట ఈ చిత్రం కోసం హీరోయిన్‌గా బేబీ ఫేం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేసిన మేకర్స్ ఆ తర్వాత ఆ నిర్ణయాన్ని మార్చుకుని బాలీవుడ్ లా పతా లేడీస్ ఫేమ్ నితాన్షీ గోయల్‌ను కథానాయికగా టాలీవుడ్‌కు పరిచయం చేస్తున్నారు.

గతంలో ఆనంద్‌తో మిడిల్ క్లాస్ మెలోడీస్ అనే ఫక్తు ఫ్యామిలీ డ్రామా సినిమాతో తెలుగు కుటుంబాలను ఆకట్టుకున్న వినోద్ అనంతోజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అంతేగాక మాస్ మహారాజ్ రవితేజ కూతురు మోక్షద ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఈ సినిమాతో ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి అడుగుపెడుతుండడం విశేషం. అయితే ఇప్పటివరకు సినిమా విషయాలు, టైటిల్‌కు సంబంధించిన ఎటువంటి విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడుతూ వచ్చారు. అయితే.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ తన ఒప్పందాలు చేసుకున్న (ఓటీటీ హక్కులు పొందిన) పోస్ట్ రిలీజ్ సినిమాలు, సిరీస్ వివిరాలు అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ ఫిలింగా ప్రకటిస్తూ తక్షకుడు పేరుతో ఈ సినిమా పోస్టర్ రిలీజ్ చేశారు. వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్తులు అనే క్యాప్షన్ ఇచ్చారు. అత్యాశతో మొదలై ప్రతీకారం కోసం చూసే వ్యక్తి కథగా సినిమా ఉంటుందని ప్రకటించారు. పోస్టర్‌లో ఆనంద్ లుక్ సైతం గన్ పట్టుకుని ఇంటెన్స్‌తో స్టన్నింగ్‌గా ఉంది.

# రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది..



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా తెరకెక్కుతున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. నీరజ కోన దర్శకురాలిగా పరిచయమవుతున్నారు.రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. నీరజ కోన మాట్లాడుతూ 'ఓ రొమాంటిక్ కాన్సెప్ట్ అనుకున్నప్పుడు దానికి సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరనిపించిందన్నారు.

సిద్ధు మాట్లాడుతూ దీపావళికి చాలా పోటీ ఉంది. ఇప్పుడు విడుదల చేయటం రిస్క్. అయినా రిస్క్ ఉన్న చోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే. ఇంకోటి టాప్‌లో చేర్చుతుందన్నది నా నమ్మకం. ఇక గత ప్రచార చిత్రాలకు, ఈ ట్రైలర్‌కు సంబంధం లేదని అంటున్నారు. అది కావాలని చేసింది కాదు. సినిమా మొదలైనప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథ చెప్పాలనుకున్నాం. అయితే టిల్లుకి ఈ సినిమాకు సంబంధం లేదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుంది. ఇక హీరోయిన్ల విషయానికొస్తే నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లీల'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిలు స్క్వేర్' అతిథి పాత్రలో మరో హీరోయిన్ కనిపించిందంతే! ఇది లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే రొమాంటిక్ సీన్స్ ఉంటాయి. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది పూర్తిగా ఫ్యామిలీ సినిమా. మా సినిమా టీమ్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. సెట్‌లో చాలా ఫన్‌గా ఉండేది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగికరించను.. అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పితీసుకొచ్చాను. రవితేజతో మల్టీస్టారర్ గురించి మాట్లాడుతూ గతంలో ఒక సినిమా ప్లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తామని చెప్పాడు.

# కాంతార -1 రికార్డు వసూళ్లు




కన్నడ స్టార్ హీరో రిషభ్ శెట్టి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన 'కాంతార : చాప్టర్ 1' విజయపథంలో దూసుకుపోతోంది. పాన్ ఇండియా మూవీగా విడుదలైన 'కాంతార' -1 పది రోజుల్లోనే పలు సరికొత్త రికార్డులను నెలకొల్పింది. రజనీకాంత్ 'కూలీ' టోటల్ రన్‌ను రెండు రోజుల క్రితం దాటేసిన కాంతార-1, తాజాగా 'సైయారా' ఫుల్ రన్ కలెక్షన్స్ ను కూడా అధిగమించింది. ఇంతవరకూ 'కాంతార' రూ.655 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ ఏడాది హయ్యెస్ట్ గ్రాస్ ను కలెక్ట్ చేసిన రెండో సినిమాగా కాంతార-1 నిలిచింది.

ఈ ఏడాది ద్వితీయార్థంలో వచ్చిన 'సైయారా' ప్రేమకథా చిత్రాలలో సరికొత్త మార్క్‌ను క్రియేట్ చేసింది. పరాజయాలతో సతమతమౌతున్న బాలీవుడ్ కు కొత్త ఊపిరిని అందించింది. ఫస్ట్ హాఫ్ లో వచ్చిన 'ఛావా' తర్వాత, ఈ యేడాది 500 కోట్ల మార్క్‌ను దాటిన సినిమాలుగా 'కూలీ', 'సైయారా' నిలిచాయి. 'కూలీ' సినిమా రూ. 520 కోట్ల గ్రాస్ ను వసూలు చేయగా, 'సైయారా' రూ.565 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసింది.

ఇంతవరకూ రూ. 655 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిన కాంతార-1... వీటిని దాటేసి... 'ఛావా' రికార్డుల వైపు దూసుకుపోతోంది. రూ.800 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిన 'ఛావా' తర్వాత స్థానంలో ఇప్పుడు 'కాంతార' ప్రీక్వెల్ ఉంది. ఈ యేడాది హయ్యెస్ట్ గ్రాసర్ గా 'కాంతార' నిలవాలంటే... ఇంకా నూట యాభై కోట్ల గ్రాస్ ను ఇది వసూలు చేయాలి.

# లిటిల్ హార్ట్స్ దర్శకుడితో నితిన్?



వరుస పరాజయాలతో ప్రయాణం చేస్తున్నాడు యువహీరో నితిన్. 2013లో 'గుండె జారి గల్లంతయ్యిందే' తర్వాత ఏడేళ్ళకు 'భీష్మ'తో మరో హిట్‌ను అందుకున్నాడు. మళ్ళీ ఐదేళ్ళుగా నితిన్ తో సక్సెస్ దోబూచులాడుతోంది.ఇటీవల భారీ అంచనాలతో వచ్చిన 'రాబిన్ హుడ్', 'తమ్ముడు' రెండు సినిమాలు పరాజయం పాలయ్యాయి. దాంతో దిల్ రాజు.. 'బలగం'వేణుతో తీయాలనుకున్న 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ నుండి నితిన్ తప్పుకున్నాడని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మొన్నటి వరకూ నితిన్‌తో 'ఇష్క్' మూవీ తీసిన విక్రమ్ కె.కుమార్‌తో 'స్వారీ' అనే స్పోర్ట్స్ డ్రామా చేయబోతున్నాడనే వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను హోల్డ్‌లో పెట్టారని తెలుస్తోంది. ఇటీవల స్మాల్ బడ్జెట్‌తో తెరకెక్కించి, బిగ్ హిట్‌ను అందుకున్న సినిమా 'లిటిల్ హార్ట్స్'. దాదాపు నలభై కోట్ల గ్రాస్‌ను ఈమూవీ వసూలు చేసింది. దాంతో ఆ సినిమా దర్శకుడు సాయి మార్తాండ్‌తో సినిమాలు నిర్మించడానికి ప్రొడ్యూసర్స్ క్యూ కడుతున్నారు. అయితే సాయిమార్తాండ్‌తో సినిమా నిర్మించే ఛాన్స్ సునీల్ నారంగ్, పుస్కర్ రామ్మోహన్‌కు దక్కినట్టు తెలుస్తోంది. ఇటీవల సాయి మార్తాండ్... హీరో నితిన్ ను కలిసి ఓ కథ చెప్పగా, అది అతనికి బాగా నచ్చిందట. ఈ కామెడీ డ్రామాకు నితిన్ దాదాపుగా ఓకే చెప్పాడని అంటున్నారు. అన్ని అనుకున్నట్టు జరిగితే, నితిన్, సాయి మార్తాండ్ కాంబోలో ఈ సినిమాను సునీల్ నారంగ్, పుస్కర్ రామ్మోహన్ నిర్మిస్తారని తెలిసింది.

# శ్రీవారి సేవలో కృతి శెట్టి

సినీ నటి కృతి శెట్టి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. టీటీడీ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు.



# నా విజయం వెనుక ఐశ్వర్యారాయ్..

తన విజయం వెనక భార్య ఐశ్వర్యా రాయ్ ఉందన్నారు నటుడు అభిషేక్ బచ్చన్. తాజాగా జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ ఉత్తమ నటుడిగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్పీచ్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. 'ఐ వాంట్ టు టాక్'చిత్రానికి గానూ అభిషేక్ బచ్చన్ ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్నారు. ఆ అవార్డును తన కుమార్తెకు, తన తండ్రికి అంకితం చేసినట్లు అభిషేక్ తెలిపారు. ఇది నాకెంతో ప్రత్యేకం. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయింది. ఈ ఏడాది ఉత్తమ నటుడిగా పురస్కారం వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ స్పీచ్ కోసం ఎన్నో రోజులుగా ప్రాక్టీస్ చేశాను. ఇది నా కల. నా కుటుంబం ముందు దీన్ని స్వీకరించడం నాకు రెట్టింపు సంతోషంగా ఉంది. నేను కృతజ్ఞతలు చెప్పాల్సిన వ్యక్తులు చాలా మంది ఉన్నారు. వారిలో 'ఐ వాంట్ టు టాక్ దర్శకుడు ఒకరు. ఇక నన్ను నమ్మి 25 ఏళ్లుగా ప్రోత్సహిస్తున్నందుకు ప్రేక్షకులుకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నా జర్నీ అనుకున్నంత సులభంగా ఏం సాగలేదు.ఎన్నో కష్టాలు దాటుకొని ఈ స్థాయికి వచ్చాను. నాకు అవకాశాలు ఇచ్చిన దర్శక నిర్మాతలందరికీ ధన్యవాదాలు. ఈ సందర్భంగా నా భార్య ఐశ్వర్య, కుమార్తె ఆరాధ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలపాలి. నా కలలను సాకారం చేసుకోవడానికి వాళ్లు నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఈ



అవార్డు గెలుచుకోవడానికి ఐశ్వర్య ప్రధాన కారణం. ఆమె చేసిన త్యాగాల వల్లే నేను ఇక్కడ ఉన్నాను. ఈ పురస్కారమే అందుకు నిదర్శనం. దీన్ని నా కుమార్తెకు, నా తండ్రికి అంకితం చేస్తున్నాను" అని అభిషేక్ తెలిపారు.

అభిషేక్ బచ్చన్ తండ్రి పాత్రలో నటించిన కొత్త చిత్రం 'ఐ వాంట్ టు టాక్. సూజిత్ సర్కార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అభిషేక్... అర్జున్ అనే ఎన్నారై పాత్రలో కనిపించారు. జీవితాన్ని మార్చే ఒక శస్త్రచికిత్స చేయించుకోవడానికి తనను తాను సిద్ధం చేసుకునే ఓ వ్యక్తి కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. దీనికోసం అభిషేక్ బరువు పెరిగారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. "ఈ పాత్ర కోసం ఎంతో బరువు పెరిగాను. పొట్టతో కనిపిస్తాను. ప్రోస్థటిక్ మేకప్ సాయంతో అలా కనిపించానని పలువురు అనుకుంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. మేకప్ సాయం లేకుండా.. ఎంతో శ్రమించి అలా కనిపించా" అని చెప్పారు.